REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD. 1930

జమీన్‌రైతు

సంపుటి — 23
సంచిక — 45
★
9—11—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

గుంటూరు అభ్యర్థుల విషయంలో ఢిల్లీ ఊసకోత!

మార్పులన్నీ చంద్రమౌళి వర్గానికి వ్యతిరేకంగా జరిగాయంటారు!

ఆంధ్రదేశంలోని 143 అసెంబ్లీ స్థానాలలో యింతవరకు కాంగ్రెస్ 140 స్థానాలకుమాత్రం అభ్యర్థులను నిర్ణయించింది. రాష్ట్రకాంగ్రెస్ సంఘం సూచించిన 140 మంది అభ్యర్థులలో 13 గురు తప్ప మిగిలిన వారందరినీ కేంద్ర పార్లమెంటరీ కమిటీ ఖాయంచేసింది. ఈ 13 గురిలోనూ నాల్గు స్థానాల అభ్యర్థుల నిర్ణయం విషయంలో రాష్ట్రసంఘాధ్యక్షులకు అధికారమివ్వగా వారు తమ పాతఅభ్యర్థులనే ఖాయపరిచారు. ఇక పోతే అభ్యర్థుల మార్పల్లా తొమ్మిది నియోజకవర్గాలలో. ఈ తొమ్మిదింటిలో మళ్ళీ రెండు నియోజకవర్గాలలో రాష్ట్ర అభ్యర్థులనే ఖాయపరిచారు. మార్పల్లా గుంటూరు, నెల్లూరుజిల్లాలలోనే.

చంద్రమౌళికి సున్నా?

గుంటూరుజిల్లాలో మంత్రి చంద్రమౌళి గారికి దగ్గర మిత్రులనుకోబడే ధారా గోపాలశాస్త్రి, పుట్టా మల్లయ్య, అరుణ రావు, పోసాని ప్రకాశరావుగారలను, వీరితోపాటు చంద్రమౌళి గారితో కలసివుంటారనుకొనే చేబ్రోలు అభ్యర్థి మరొకరు మార్పుచేయబడ్డారు. ఐతే, వారిస్థానే నిర్ణ

—కొరత ఆఖరు పేజీలో

సోదెలో కమ్యూనిస్టు భూతాలు!

వావకోసం సోదెకులోకే కమ్యూనిస్టు భూతాలు భూవశంలోకి వస్తున్నాయట - కృష్ణాజిల్లా యిబ్రహీం పట్నం ప్రాంతంలో.

కొన్నాళ్ళక్రిందట యిబ్రహీం పట్నం సమీపంలో గొట్టుముక్కల కరణాన్ని కమ్యూనిస్టులు హత్యచేసిన సందర్భంలో కొందరు కమ్యూనిస్టులు పోలీసు తుపాకి గుళ్లకు ఎరైనారు. వారు యిప్పుడు ఆప్రాంతంలో వర్షాలు పడనీయకుండా అడ్డుపడుతూ సోదెచెప్పే ఎరుకలకు భూనుకున్నారట.

చుట్టుపట్ల ఎవిమిది మైళ్లకు అవతలనే వర్షం పడుతుందిగాని యీలోపల శూన్యమే నట!

35 కోట్లను ఆదుకొంటున్న గండు సింహం



సింగాన్ని తికానంగ చేయతున్నాయ్ కుక్కలన్ని
నంగినంగి అరుపుంతె నింగిపైకి యెగురుతున్నాయ్
రంగమునకువస్తె నేటి రంగు బైటపడుతుంది.
మంచి మంచి మృగముల్నా మచ్చికతో చూస్తుంది
క్రూరమృగములనంత కొరికి పారేస్తుంది
అడవికి రక్షచెప్పి అదుపులో పెడ్తుంది
సింగమంటె సింగము, చిత్రమైన సింగము;

—చిన్నారిగాంధిసింగము.

కాంగ్రెస్‌కు కాళాజీ రాజీనామా

ఆంధ్ర ఫ్రంటు అనే కొత్తపార్టీ నిర్మాణం

అయ్యదేవర కాళేశ్వరరావుగారు చివరకు కాంగ్రెసులోగల అఖిలభారత, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యత్వములకు రాజీనామా యిచ్చారు; శాసన సభా సభ్యత్వమునకుకూడా రాజీనామా యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర సిద్ధికి కృషిచేసే "ఆంధ్ర ఫ్రంట్" ను స్థాపించారు. దాని తరఫున పోటీ చేయబోతున్నారు విజయవాడ నియోజకవర్గం నుండి మద్రాసు శాసనసభకు. ధాన్యాలు ఎట్లా ఉన్నాయో యింకా చెప్పలేము. డాక్టరు చలపతిరావుగారు ఉపసంహరించుకుంటే అనుకూల వాతావరణం ఏర్పడవచ్చు.

చివరకు ఆంధ్రఫ్రంటు తరఫున యీయన ఒక్కడే అవుతాడేమో?

ఒక్కటిమాత్రం నిజం. రాష్ట్రకాంగ్రెస్ నాయకుల రాచకీయ దురంధరత్వము,వున్న ఒక్క మనిషిని కాంగ్రెసునుండిలాయటకు పాపంపదంలో విజయవంతంగా పనిచేసింది.

ఇక పట్టాభిగారివంతు మిగిలింది. ఎన్నికల ఫలితాల తర్వాత లాయనవంతురావచ్చు.

ఎంతైనా సర్దార్ పట్టిగారి గొంతుమీదకు వచ్చింది యిదంతా! ఎవరికో! తెలకపడగాలను మంచి వడగళ్లువాన వచ్చినట్టు

హొటల్

అజంత

(హోటల్ 'నందనం' మిద్దెమీద)

భోజన, వసతిగృహము

★

స్నానపానాదులకు వీలు, బసచేయుటకు గదులు, భోజనానికి సౌకర్యము, నానావిధ నవ్యపరికరములతో ప్రారంభించబడినది.

నూత్నభవనము—నూత్న పరికరాలు
నూత్నవిధానము-అంతానూత్నమే!

ఒకమాటు మా ఆతిథ్యస్వీకరణకు అర్థిస్తున్న.

—జి.వి. గోపాలయ్య.

ప్రకాశంపై తిరుగుబాటు!

ప్రకాశంగారి ప్రజాపార్టీ 123 గురిని అభ్యర్థులుగా పెట్టింది యింతవరకు. అన్నదమ్ములను అదుపులుంచాలనే, తమ పార్టీ అభ్యర్థులుగా ప్రకాశంగారు ప్రకటించుకోవటం శోచనీయం అంటూ మేము రంగాపార్టీ ప్రతినిధులుగా వుంటాం అన్నారు. ఇది విశాఖపట్నం జిల్లాలలో. ఇతర జిల్లాలలో కూడా ప్రకాశంగారిచే బొట్టు పెట్టించుకున్న వారిలో చాలా మంది రంగాగారి అభ్యర్థులేనని, అందువల్ల అలాంటి వారికి రంగాగారు పోటీ పెట్టరని, యితర ప్రకాశం భక్తులకుమాత్రమే వారిపోటీవుంటుందని అంటున్నారు.

మద్రాసులో ప్రకాశంగారి పోర్టు నియోజకవర్గంలో మాత్రం తీవ్రమైన పోటీ [illegible] ప్రకాశంగారికి [illegible] నేటికి తెలియలేదు.

ఐక్యరాజ్య సమితికి వెళ్లటమంటే అమెరికా రష్యాలనే అబోతులమధ్య ఇరుక్కోవడమే!

చర్చిల్ ప్రభుత్వ తొలి తిరోగమనం?

ఈ క్కు పరిశ్రమను జాతీయం చేసిన అట్లీ ప్రభుత్వ చర్యను రద్దు చరచే బిల్లును ప్రవేశ పెట్టబోతున్నదట చర్చిల్ ప్రభుత్వం. కాలచక్రం వెనక్కు తిరుగుతున్నదన్నమాట!

ఐక్యరాజ్యసమితి అసమర్థ జీవయాత్ర! ★

అందుకే ఆ సమితికి దూరంగా వుండాలనే మూడోవర్గం రోజు రోజుకూ బలపడుతూంది!

ఐక్యరాజ్యసమితి ఆరవ వార్షిక సమావేశం పారిస్‌లో జరుగబోతున్నదనగానే - అంతర్జాతీయ రాజకీయ సమస్యలలో కొంత పునస్సంచలన మారంభమయింది -

ఐక్యరాజ్యసమితియొక్క గడచిన ఆరు సంవత్సరాల జీవితంలోనూ - అది ఏమి చేసింది? ప్రపంచ శాంత్యభ్యుదయాలను ఎంతవరకు సాధించింది? అని ప్రశ్నించుకొనిచూస్తే ఆశకు బదులు నిరాశ, తృప్తికి బదులు అసంతృప్తి కలగక మానదు -

ఇండోనేషియా సమస్యవంటి ఏ ఒకటి రెండు విషయాలనో తప్ప ఐక్యరాజ్యసమితి తృప్తంగా పరిష్కృతమైన సమస్యలు చెప్పుకోదగినవి ఏమీలేవు -

ఒకనాడు మధ్యప్రాచ్యంలో మరొక మహా సంగ్రామాన్ని కల్పించగలదని భీతి కలిగించిన ఇశ్రాయిల్ సమస్యకూడా ఐక్యరాజ్యసమితి తృప్తికరంగా పరిష్కరించలేకపోయింది. అరబ్ యూదు తగాదాలు తుపాకీగుండ్లమధ్య తూట్లు పడి, వాటియంతట అవే చల్లబడినవిగాని, సమితి సాధించిన దేమీలేదు. సమితి దానిని సాధించియే వుండినట్లయితే, పాలస్తీనా సమస్యపట్ల అరబ్‌లీగ్ ఇంకా కారాలు, మిరియాలు నూరుతూవుండవలసిన అవసరంలేదు -

పోతే, ఈమధ్య వార్తావర్గంనుండి వైదొలగిన దక్షిణాఫ్రికా మలాన్ రంగురోగంసమస్య, పెరెట్సీ భూమానసమస్య, మొరాకో సమస్య, షెరించి ఇండోచైనా సమస్యవంటివి యింకా అపరిష్కృతంగానే నిలిచివున్నాయి. ఈ సమస్యలపట్ల సమితి ప్రదర్శించిన అసమర్థతవలననే ఇవన్నీ అణిగి మణిగి పడివున్నాయి గాని, సమితిచేసిన పరిష్కార సూచనవలన మాత్రంకాదు.

ఇక గడచిన వారంలో కేంద్రమండి వచ్చిన కొన్న కాశ్మీర్, బెర్లిన్ సమస్యలు; సంవత్సరం చైనాకునుండి సరిహద్దువృత్తాన్నున్న కొరియా గొడవిడదాం వేరుగా చెప్పుకోనక్కరలేదు.

ఇంతలోనే సమితి దర్పుకెక్కిన పర్షియా నూనెసమస్య, ఇక త్వరలోనే సమితి చేరబోతున్న ఈజిప్టు సమస్యలనుగూర్చి యిప్పుడు క్రొత్తగా ప్రస్తావించ నవసరంలేదు.

ఈవిధంగా సమితి చర్యలనుగూర్చి సమీక్షించ యత్నించినట్లయితే, అది ఏ ఒక్క సమస్యనూ గట్టిగా గట్టెక్కించిన సందర్భం కానరాదు. సరిగదా-మరొకవిధంగా చూచినట్లయితే, నాన్చి నాన్చి ప్రతి సమస్యనూ నట్టేట ముంచడానికే "సమితి ప్రయత్నిస్తున్నట్లు తోచకమానదు.

ఇంతేగాదు; సమితి అసమర్థపు కార్యకలాపాల కృతంగా ప్రపంచంలో సమస్యలు ఎక్కువవుతున్నాయని, విభేధాలు అగణితాలు అవుతున్నాయనికూడా రూఢమవుతుంది. ఇందుకు తగిన కారణాలుకూడా లేకపోలేదు.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి సమితి పీఠం ఒక చర్చావేదికయితే, దానిజన్మ సార్థకమయ్యేది. కాని, అది రెండు కూటాలమధ్య జరుగు పోటా పోటీలకు ఒక గోదాగా మారిపోయింది.

పిక్కచరిచి సవాల్ విసిరే యిద్దరు ప్రత్యర్థులకు 'విజయం' అనేదితప్ప, న్యాయాన్యాయాల ప్రసక్తేయుండదు. ఇది నిజం. అమెరికాను చిత్తుచేయటానికి రష్యా, రష్యాను చిత్తుచేయటానికి అమెరికా వేసుకొనే చదరంగపు యెత్తులతో ఐక్యరాజ్యసమితికి పాక్షికదృష్టి అలవడిపోయింది. అమెరికా సమితిలో రష్యా కంటే ప్రాబల్యాన్ని ఆర్జించటంలో సమితి కలవ ప్రయోజనంకూడా వారి వారి స్వార్థాల ననుసరించినట్లుగా వుంటుందనేది ఇటీవల రూఢిమైపోయింది.

సమితికి పాక్షికదృష్టిని అలవర్చడమే కాదు-సమితికి సైన్యసంపదను సమకూర్చి పెడుతున్నాననే పేరుతో, అమెరికా తనసైన్యాలను సమితి పేరుపెట్టి, యితరదేశాలపై దూకడానికికూడా వెనుదీయదని-కొరియాసమస్య వ్యక్తంచేసింది.

కొరియా యుద్ధంలో సమితి జెండాక్రింద అమెరికా సైన్యాలతోపాటు ఇతర దేశాల సైన్యాలుకూడా పోరాడినవంటే, ఆ యితర దేశాల సైనికబలం నామమాత్రమైనదే; అదిన్నీ, అమెరికాకు భయపడి యుద్ధంలో పాల్గొన్నవే గాని, మనఃపూర్వకంగా యుద్ధానికి దిగినవి కావు.

అమెరికా పెత్తనంక్రింద సమితి ఒకపాక్షిక దృష్టిని అలవర్చుకోవడమేగాక, యుద్ధావాంతరాన్నికూడా పెంపొందించుకొంటున్నదనే విషయాన్ని మనం తెలుసుకోవడం ఈ సమయంలో చాలా అవసరం-

అయితే, ఈ విషయం ఆయాదేశాలకు ఈ వరకే కొంతవరకు అవగతమయింది; కాని, ఆయాదేశాలు ఈ విమర్శను పైకిచెప్పలేకపోతున్నాయి. న్యాయాన్ని కోరే ఏ ఒకటి రెండు దేశాలో ఈవిధంగా విమర్శిస్తే వాటి విమర్శను గుర్తించేవారు ఈనాడులేరు.

సమితి ఈవిధంగా అమెరికా పెత్తనం క్రిందకు పోవటమూ, ఏ సమస్య చర్చకు వచ్చినా, అది అమెరికా రష్యాల ముష్టియుద్ధానికిలోనై న్యాయం జరగకపోవడమూ - గమనించి, కొన్ని దేశాలు ఈ సమితినుండి వైదొలగటానికి, మరికొన్ని దేశాలు ఎట్లయినా, ఈ సమితి దరిచేరకుండా వుండటానికి తంటాలు పడుతున్నాయి.

గత వారంలో కాశ్మీర్‌వందు ఆరంభమైన రాజ్యాంగపరిషత్తును ఉపక్రమిస్తూ అధ్యక్షుడు ఉద్ఘాటించిన విషయం "సమితిలో మనకు ప్రమేయంలేదు. నలభైలక్షల కాశ్మీర్ ప్రజలు చేసికొనే నిర్ణయాన్ని సమితికూడా ధిక్కరించలేదు. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొంటాం" అన్న విషయాన్ని గమనించినట్లయితే, నాలుగేండ్లుగా సమితి చర్యలవల్ల విసిగి వేసారివున్న కాశ్మీరీల అభిప్రాయం ఏవిధంగా వున్నదో వ్యక్తమవుతుంది.

సమితి దర్పుకెక్కిన కాశ్మీర్‌మాదిరిగానే అటు జర్మనీకూడా ఇట్టిధోరణిలోనే వుంది. పశ్చిమరాజ్యాల ఆధిపత్యాన్ని తొలగించుకొని, వాటితో సమాన స్థాయిగల స్థానాన్ని సంపాదించుకొనగల ఐక్య జర్మనీ స్థాపనకు జర్మనులు తహతహపడుతున్నారు. అటు రష్యా, ఇటు పశ్చిమరాజ్యాలు వేస్తూవుండే ఎత్తుపై యెత్తులకు గురికాకుండా తమ ప్రతిపత్తిని పునరార్జించుకొనడానికి వారు సాయశక్తులా కృషి చేస్తున్నారు. ఈ సందర్భములో పశ్చిమ, తూర్పుజర్మనీ అధ్యక్షులమధ్య కూడా ఒక సమావేశం జరుగడంకూడా సంభవమని కొన్ని వార్తలు వస్తూవున్నాయి.

ఈ రెండు వృత్తాంతాలనుబట్టి చూచినట్లయితే సమితి చర్యలమీద ఆయా దేశాల్లో అసంతృప్తికారం ఇనుమడిస్తున్నదని, సమితి మధ్యవర్తిత్వాన్ని అర్థించడమంటే, అమెరికా రష్యాలనే అబోతులమధ్య ఇరుక్కోవడమని,

—కొరత 9-వ పేజీలో

పరిణామ శూలలకు
Gastric Deuodenal Ulcers
దివ్యౌషధము



ఈ వ్యాధి ఆహారము జీర్ణము అగునప్పుడు ఏర్పడును. కడుపు నొప్పులు ఎన్ని సంవత్సరముల నుంచి యుండినను ఎంత పోడా వుప్పు నించి యుండినను - ఏదేశమున్నవారి యుండినను గ్యారంటీగా 100/-కి మారు చేయును కాగుదే యుండును. 15 రోజులకు సరిపడు ఔషధం 20-0-0 లు.
ఆశతో కలుపుండి కాగుచేసి యున్నాము.
పి. సుబ్రహ్మణ్యం – లక్ష్మీపురం – నెల్లూరు
(పరిణామశూలలకు స్పెషలిస్టు)

జీవాంజన్



అన్ని జబ్బులకు మెప్పులకు జీవాంజన్
JEEVANJAN LABORATORIES LTD.
SOLE AGENTS
K. K. PILLAI & CO.

శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు



ఇష్టాగోష్ఠి

కోలనార్

ఎలెక్షన్‌లో పాల్గొనటం ప్రజలకు విమోచనివ్వ తల కెక్కించే ఉద్దేశంతోగాదని ఒకరంటే;

తెలంగాణా గొంతుకోత తాత్కాలికంగామాత్రమే వాయిదా వేశామని మరొకరు;

కసాయి కమ్యూనిస్టు లెవ్వరు బయటకు రానవసరంలేదని వేరొకరు.

ఇలా కమ్యూనిస్టులకు గావించిన సూచనల అంతరార్థం!

ఎలక్షన్ పేర దేశవ్యాప్త కమ్యూనిస్టుకుట్ర!

కమ్యూనిస్టులకు యెలెక్షన్లు, ప్రజాస్వామిక నిర్ణయాలలో నమ్మకంలేకలేదు.

ప్రజలు తాము చెప్పినట్లు చేయాల్సిందేగాని ప్రజలకు కావలసింది తాము చేసిపెట్టడం అనేది యెరుగకపోవాలేరు. ప్రజానిర్ణయానికి బద్ధులైవుండాలంటే వారికి గిట్టనేగిట్టదు.

పేర పేరాల రాజ్యాంగాలు, "ప్రజలే సర్వాధికారులు" అని ప్రకటించాయి. కొత్త బిచ్చగాడికి పొద్దెరగనన్నట్లు కొత్తగా ప్రజారాజ్యమైన (!) చైనాలో మాటిమాటికి 'ప్రజ' అనే శోకం ముందు కలుపుతూనే వున్నారు. ప్రజాచైనా, ప్రజారిపబ్లిక్, ప్రజాప్రభుత్వం, ప్రజాకోర్టు... ఇట్లా ప్రతిదానికి 'ప్రజ' అనేపదం జోడిస్తూనేవుంటుంది, ప్రజలలోను, ప్రజాస్వామికంలోనూ నమ్మకం వున్నా లేకపోయినా. అదంతా ఒక నటన, నాటకం!

అంతేగాని, కమ్యూనిస్టులు ప్రజలే సర్వాధికారులనిగాని, ప్రజానిర్ణయానికి బద్ధమైవుండాలనిగాని, ఒకక్షణంగూడ అనుకోరు.

*　　*　　*

యెలెక్షన్ అనేది ప్రజల అభిప్రాయాన్ని, అవసరాలను తెలుసుకొనుటకు, ప్రజానిర్ణయాలను ప్రకటించుకొనుటకు ఒక కొలబద్ద గదా? అంతకు మించిన ప్రజాస్వామిక, న్యాయమైన కొలబద్ద మరొకటి లేదుగదా?

ఇక ఆ యెలెక్షన్లను గురించి కమ్యూనిస్టు వన్నమాట! యెలెక్షన్లన్నా, ప్రజాస్వామికమన్నా, ప్రజానిర్ణయాలన్నా వారికి సరిపడని గిట్టదన్నమాటే!

ఇంతకూ కమ్యూనిస్టులు మాటిమాటికి 'ప్రజ' అనే పదం ప్రయోగించటంఅంతా కట్టి బూటకమే నన్నమాట—అంతా మాయనాటకమన్న మాటే!

*　　*　　*

'ఇంకా ఇటుచూడండి మొన్న నెల్లూరులో

కమ్యూనిస్టు కసాయిలను ఊచకోతకు రమ్మని పిలుపు

కమ్యూనిస్టు xంగా చినకొండయ్య పత్రికా విలేకరి కామ్రేడ్ గోపాలన్‌ను ఇంటర్వ్యూ చేసి, తెలంగాణా పోరాటం తాత్కాలికంగా విరమించినట్లేనా? అని అడగటం దానికి ఆయన "అవును" అని తలవూపటం జరిగిందని, ఆయన పత్రికే ప్రకటించింది.

ఇది మా అనుమానాన్ని, భయాన్ని మరీ బలపరుస్తోంది. గతవారంవ్రాస్తూ "తెలంగాణా గొంతుకోతను, తాత్కాలికంగా మాత్రమే కమ్యూనిస్టులు వాయిదా వేశారని, గొంతులు కోసే హక్కును తమచేతుల్లో రిజర్వు చేసుకొన్నట్టి సమయంలో పాల్గొంటూ ఓట్లు చేసి, ఒక దానికొకటి సమన్వయించిచదువుకుంటే, ఆసలు సిసలుగర్వంతింపు కమ్యూనిస్టులు ఒక కుట్రకు తయారవుతున్నారని తెలుసుకోవచ్చు.

*　　*　　*

యెలెక్షన్లలో పాల్గొంటున్నది కేవలం యెన్నికలలోగెల్చి పట్టంగట్టుకోవాలనే పేరాశతోగాదు. అమాట కామ్రేడ్ డాంగేగూడ ఒప్పుకున్నాడు. ఇక అయితే యెందుకీయెన్నికలలో పాల్గొనటం అంటే - పాలకుల్ని హింసలను తిరగేసుకొని, కొత్తమిత్రులను కల్పుకొని, దెబ్బతిన్న ప్రతిష్టను తిరిగి పుంజుకొటానికి యెలెక్షన్ కాలపు కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం వుపయోగపడుతుందిగదా అని ఆలోచన.

ఇక అసిమ్మట తెలంగాణా పోరాటం తాత్కాలికమని అనటే అన్నాడుగాబట్టే; తెలంగాణా ఆయుధాలను అప్పగించే ఆలోచనే కమ్యూనిస్టులకు లేదుగా బట్టే, తిరిగి 'తెలంగాణా గొంతుకోత' ప్రారంభించాలనే ఆశే సమయంలో సి. క. రావు అనిపించినట్లు అజ్ఞాతంలో వుండిపోయిన 'కమ్యూనిస్టు కసాయిలు' (మన్యంలో ప్రభుత్వానికిలొంగి, పోటుల్లో యిరుక్కుంటూ) "ఊచకోత" ఉధృతంగా కొనసాగిస్తూ పాలించాలని, ఆ విధంగా వారి విప్లవపు ఆరాచకకృత్యాల విజృంభణకు యీ యెలెక్షన్ ఆవేశాన్ని ఒక సాధనగా ఉపయోగించుకోవాలని కమ్యూనిస్టుల ఆలోచన! అంతేగాని ప్రజలకు సేవ చేద్దామనిగాని, ప్రజానిర్ణయానికి బద్ధులై, ప్రజాస్వామికంగా నెలకొనే ప్రభుత్వ కార్యక్రమాలను, సేవాకార్యాలను కొనసాగనీయాలనిగాని వారికోరిక కాదని విదితమౌతుంది!

*　　*　　*

కావున గోముఖవ్యాఘ్రాలవలె, వచ్చే కమ్యూనిస్టులతో యెలెక్షన్ కాలపు సంధిగాని, చేసే రాజీగాని, దౌర్జన్య అరాచక శక్తులకు ప్రోత్సాహకరంగానే వుండగలదు. కావున కాంగ్రెస్ వ్యతిరేకాంధకార బంధువులై, కమ్యూనిస్టులతో తియ్యగాదిక, ప్రజాస్వామిక రాజకీయ పక్షాలు తమ పంథాను మార్చుకోవటం మంచిది.

తెలంగాణా గొంతుకోత తాత్కాలికంగా నిల్పారట!

నాయకుల అభిప్రాయ మేమిటో తెలుసుకోండి! అసలు సంగతి బయటపడుతుంది. కమ్యూనిస్టుల ముందుచర్య యేమిటో తెలుస్తోంది!

జ్యోతిబాసు - పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు నాయకుడు. అంతేగాదు కేంద్ర కమ్యూనిస్టు అగ్రనాయకులలో ఒకడట! ఇటీవల తెలంగాణాలో మలబార్ గోపాలన్‌తోసహా తిరిగి నాటకమాడిన నీటుగాడు!

యెలెక్షన్లగురించి తమ పార్టీ ఏమనుకుంటున్నదీ ఆయన బయటపెట్టాడు.

"దేశాన్ని యెదుర్కొంటున్న అసలు సమస్యల పరిష్కారం, యెన్నికలద్వారా జరుగుతుందనే నమ్మకం లేకపోయినా, దేశంలో జరుగుతున్న ఒక ప్రధాన సంఘటన గాబట్టి మా కమ్యూనిస్టుపార్టీ యెన్నికలలో పాల్గొంటున్నది"

(మా. హిందు 31-10-51)

అంటే మన కమ్యూనిస్టులు యెలెక్షన్లలో పాల్గొంటున్నది కేవలం ఆశ్యాలోచన తోనే కుంటూనే, యెన్నికలలో పాల్గొనే స్వాతంత్ర్యము కావాలని" అంటున్నారని వ్రాశాను. దీన్ని అటు జ్యోతిబాసు, యిటు మలబార్ గోపాలన్ గారలిరువురు, యిలా ఒక్క వారంలోనే దాపరికంలేకుండా తమ మనసులోని ఆలోచనను, అర్థంచేసుకోగలవారికి తెలిసేట్లుగా చెప్పారు!

*　　*　　*

"కనకు తెలిసినయర్థంబు తనివిదీర, మనుల కందిచ్చి, దరిచెడి" వాడే పరమమతి అన్నారు. మరి కుట్ర తెలుసుకొన్న తర్వాత, ప్రజా శ్రేయస్సుదృష్ట్యా దాన్ని బయటపెట్టక, మధ్యపడియుందనిస్తే. నేను తేకకోరిహీనవృత్తానుగదా! కావునే 'కమ్యూనిస్టులయెలెక్షన్ కుట్ర' నీవారం బయటపెట్టినాను.

ఇంగో—ఇటుచూడండి ... యింకో కథమాట! "లొంగిపోయే కమ్యూనిస్టులకు నా సహాయము దొరకబోదు గాక. పైపెచ్చు నా కిష్టరకు వారు వచ్చుటకలన, తిట్లుగాకా, భరించవలసివారగుదురు" అని కాకినాడ కమ్యూనిస్టునాయకుడు సి. వి. కె. రావుగారు సంకేతంలో చెప్పుచున్నారు.

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల వెండకళను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన కొంచెముంచిన అమరుత్వ(ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించినాన్న యీవాసనద్రవ్యము కొన్నిచుక్కలు మీ శిరోజములపై చల్లుకొనినతో యిట్టి ప్రశ్నలకల్ల మామూలు సువాసనల వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., B MBAY.

నందిగామ కాంగ్రెస్ టిక్కెట్టుకు కాళాజీ సలాం!

రావూరు తా॥ పూటుకూరు గ్రామకాపురస్తురాలు మేకల పెంచలయ్యభార్య పిచ్చమ్మ వ్రాయించి దాఖల్ చేసిన్ను విషయం

ప్రకటన

✲

పూటుకూరు గ్రామంలో మేకల వెంకటప్పనాయుడుభార్య అచ్చమ్మ అనుఆమె తన భర్త చనిపోయిన తదనంతరం నా భర్తఅయిన పెంచలయ్యను తెచ్చుకుని తనఆస్థియిచ్చునట్లు ఏర్పాటు చేసుకుని చిన్నప్పటినుంచి సదరు అచ్చమ్మ పెంచుకుంటూ, తన యింటిలోని ఆస్థిఅంతయూ తనకు యిచ్చునట్లుచెప్పి సదరుఆస్థిలో సర్వము నగైరా యాజమాన్యపనులు అతనివల్ల చేయుచు అతని పోషణలో వుంటువచ్చినది దరిమిల్లా నా భర్త సుమారు 4 మాసములక్రిందట క్షయవ్యాధివల్ల చనిపోయినాడు. తర్వాత ఆమెకు, నాకున్ను కొన్ని మనస్పర్ధలు పెట్టి ఆమెచెల్లెలు కుమారుడైన సూరాయపాళెం గ్రామకాపురస్తుడు కొండయ్య అనుఅతను ఆమెనుపిల్చుకునిపోయి అతను పోషిస్తున్నాడు. ఆమెకు సుమారు 70 సం॥ల వయస్సువున్నది. ఆమెకు దుర్బోధలుచెప్పి ఆమెవల్ల విక్రయముగాని - అడుమానముగాని పెట్టుకుని రిజిష్టరుచేయించుకున్నట్లు పుకారాలు కలిగియున్నవి. నేను విచారించితే ఏమిన్ని బయటికి కనుపడలేదు గాన ఆమెవల్ల విక్రయంగాని, అడుమానంగాని ఏలాటివి జరుపుకోరాదదు. అట్లు జరిపినను చెల్లనేరవుగాన నేను హక్కుదారురాలను. నా పొజిషన్ ఆ గ్రామంలోని యిల్లు, భూములు అంతయు నా స్వాధీనంలోవున్నవి.

యిట్లు నివాని,

—మేకల పెంచలయ్య భార్య పిచ్చమ్మ.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును



చర్మరక్షకడిపో — మద్రాసు-6

ముగ్గురు కేంద్రపార్లమెంటరీబోర్డు సభ్యులు బలపరిచినా మోటూరు సత్యనారాయణకు గుడివాడ పార్లమెంటుసీటు చిక్కలేదు. బొడ్డ వెంకయ్యయనిన్నా బలరామకృష్ణయ్యగారు చేసిన శల్య సారధ్యానికి ఆనాటి పారితోషికమైనా వుండవద్దా? కాంగ్రెసువిద్రోహులైన రంగా, ప్రకాశం గార్లను బయటకుపంపివేసి, తానుమాత్రం అందులోనే కలబడిపోయిన సీతాధిపుడు.

కేంద్రంలో సంజీవరెడ్డి బలరామకృష్ణయ్యకే ఉండాలని పట్టుబడితే, ఆయనకు రాష్ట్ర రామరాజకాహారు మోటూరును డాల్మియా యేజంటని, ధనికవర్గంచేతి కీలుబొమ్మని, చిత్రవిచిత్రంగా చిత్రించాడట. తెలుగులోనూ. వచ్చినంతవరకు ఇంగ్లీషులోనూ. ఎట్టయితేనేం యీ గండం తప్పింది. కాని యింకా ముందుంది ముసల్ల పండగ.

కమ్యూనిస్టులు శ్రీనివెట్టి దెబ్బకొడతామంటారు. రంగాగారి ప్రజాపార్టీ హనుమంతరావు అనే యువకుణ్ణి అభ్యర్థిగా ప్రకటించారు. ఈయనకు బలరామకృష్ణయ్యగారికంటే ఎక్కువ ధైర్యమంటారు. ఏమైనా రంగాగారితోసహా ఆయన పార్టీని తూర్పారబట్టే బాధ్యత కాంగ్రెసు తరఫున దుగ్గిరాలవారికన్న మాటే!

కె. ఎమ్. పి. అభ్యర్థికూడా తప్పడట. ఇన్ని ఆయాసలు బలరామకృష్ణయ్యగారు తనుకాకపోయినా కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపుకు అవకాశాలు వున్నాయంటారు. ఇంతకూ అటు అడుసుమిల్లి సుబ్రమణ్యేశ్వరరావు, ఇటు సీతామహాలక్ష్మక్కయ్యలమీద పోటీలపై ఆధారపడివుంటుంది.

ఎన్నికలకంటే ముఖ్యమైనది డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు బందరునుండి కాంగ్రెసు పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నుకోబడడంతో చిక్కుపడ్డారు. వెనుకటికి హామ్లెట్‌కువచ్చిన సమస్యే ఎదురయింది. నిలబడడమా? మానడమా? తీరా నిలబడడానికి నిశ్చయించుకున్నాక, కమ్యూనిస్టు పోటీతప్ప మరొకటి వుండదనుకుంటే ప్రజాపార్టీ పోటీకూడా తప్పలేదు.

కృష్ణా జిల్లా మూడోపార్లమెంటుస్థానం విజయవాడనుండి శ్రీరాజ్యం సిన్హాయే నిర్ణయించబడింది. శ్రీరేకాపల్లె విద్యావతి కావడంకూడా ఆమె దరఖాస్తుకు బలమిచ్చింది. శ్రీకాకుళం కమిటీలోకూడా పరిగణించబడిన పిడికిటి రామకోటయ్య దరఖాస్తు మహిళ కావికారణంగా వదిలివేయబడిందని చెప్పుకుంటున్నారు.

మరి కరుడుగట్టిన శాస్త్రీయుడు గోపరాజు రామచంద్రరావుగారి పోటీ యీ సెంటు

కృష్ణ ఎలక్షన్ కబుర్లు

తప్పదు మిగతా పార్టీలు పోటీలు పెట్టకుండా రామచంద్రరావుగారిని బలపర్చడం తటస్థించితే పోటీ లలమైనదే. కాని ప్రజాశంగారు తులసీరావు అనే యువకుణ్ణి తెరపైకి ఎక్కించారు తమ అభ్యర్థిగా. విద్యార్థి అయినా నిరాడంబరంగా తనకున్న దిన ప్రజాసేవ చేసుకొని పోయే వ్యక్తి; రాజకీయ రంగాన పెద్ద మూడిద చేగాని వాటిలో కొట్టుకొనిపోవడానికే ప్రథమం. వడింపల్లి మొదలైనవారిన్ని ఎలక్షను ఖర్చులతోసహా మిగతా ఖాంగు అంతా తాము సమకూరుస్తామని హామీ యిచ్చి, ఆయనను "మను" అనిమాత్రం అనుకోమన్నారట.

సమస్తామరి డాక్టరు దలపతిరావుగారు ప్రజాపార్టీ తరఫున ఆహ్వానం పంపారట. ఈ రాజకీయ పరమపదసోపానపటంలో కాకోలి పెద్ద పాము నోట్లోనే కబ్బారా ఆకేది యింకా నిశ్చయింగాలేదు.

* * *

కంచికచర్ల, తిరువూరు నియోజకవర్గాలలోమాత్రం పరిస్థితులలో మార్పులేదు. ప్రారంభంలోనే కాంగ్రెసు అభ్యర్థులు వెంకటరత్నం, రామయ్యగార్లతరఫున సాగిపోతోంది. తిరువూరుకు మైలవరం జమీందారు నరసింహారావుగారు హిందూమహాసభ, ప్రజాపార్టీల తరఫున పోటీచేయాలని కొందరు కోరుతున్నారట. పురజనుల కోరికపై నాటక ప్రదర్శనములకులబే జమీం

రంగా వ్యతిరేక ప్రచారానికి కాంగ్రెస్ పట్టుకొమ్మ బలరామకృష్ణయ్య

ఎంతయినా పెద్దప్రచారం. మీదనేగాని రంగా సీరావుగారు ఓటర్లను ఆకర్షించుకోనేట్టు చేయడం కష్టం. ఇంకా రామరాజ్య పరిషత్తోటట! లోక్‌పార్టీ తరఫున భారతీదేవి రంగాను నిలబెట్టాలనేవారు కొందరున్నా, ఆమె అంగీకరించేటట్లు కనబడడంలేదు.

* * *

అసెంబ్లీ నియోజకవర్గాలకువస్తే కాశీశ్వరరావుగారు ఒక్కసారి దిగజారారు. ధైర్యంగా 'జగ్గయ్యపేట, - నందిగామ'లకు నిల్చుంటానని సిద్ధపడిన కాశీ 24 గంటలపాటు కష్టముంటే నిర్ణయమార్చుకుంటూ కెళిగాక్రిం యిచ్చాడు నెహ్రూకు. అన్నమాటప్రకారం కౌన్సిల్ సీటు యిప్పిస్తాడా నెహ్రూ? ఇదే అవకాశమని కాశీశ్వరరావుగారిని స్వతంత్రుడిగా పోటీచేస్తే బలరామకృష్ణయ్యగారు ఎన్నికలలో పాల్గొంటారా!

కంచికచర్లకు పెదర్ల వెంకటసుబ్బయ్యగారి రైతుకూలిపార్టీ అభ్యర్థిత్వానికి ఏదో అడ్డుతగులుతున్నది. లేకపోతే యీసరికే నుంచి ఊపులోవుండవలసిన వ్యక్తిగదా!

* * *

విజయవాడలో చిట్టిగారు వార్డు ఎలక్షను ఆఫీసులు పెట్టుకుంటున్నారు. సైకిళ్ళపై ఊరేగింపులతో "కాంగ్రెసుకే మీ ఓటు" అనే నినాదాంతో ప్రచారం ప్రారంభమైంది. డాక్టరు దలపతిరావుగారు యింటింటికివెళ్ళి ఓట్లు అడగడంతో ప్రారంభించారు కార్యక్రమం. కామ్రేడ్సు చెట్లక్రింద మీటింగులు పెడుతున్నారు. చివరి క్షణంలో కమ్యూనిస్టులు పోతరాజును పెట్టకుండా దలపతిరావును బలపరుస్తారేమో!

నెల్లూరు రైళ్ల- రాకపోకలు

ఉత్తరంపోయేవి

		బయలు వచ్చుటకి	దేరుటకి
విశాఖపట్నం పాసింజర్ (27)	ఉ॥	5.57	6.20
ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (3)	మ॥	11.51	11.54
బెజవాడప్యాసింజర్ (29)	,,	12.45	12.50
కలకత్తా జనతా ఎక్స్‌ప్రెస్ (33)	సా॥	2.38	2.43
పూరీప్యాసింజర్ (9)	రా	11.46	11.50
కలకత్తామెయిల్ (1)	,,	12.28	12.33

దక్షిణంపోయేవి

మెయిల్ (2)	రా	2.39	2.44
ప్యాసింజర్ (33)	తె॥	4. 7	4.12
జనతాఎక్స్‌ప్రెస్ (10)	మ॥	1.04	1.09
బెజవాడప్యాసింజర్ (30)	,,	2.26	2.31
ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (4)	,,	2.39	2.43
విశాఖపట్నం పాసింజర్ (28)	రా	10.40	10.58

రైతు పంచాంగం

వర్షవిచారణ

1951 నవంబరు 6 తేదీ మంగళవారంరాత్రి గం 12 లకు చంద్రుడు మకర జలరాశి కటక జలరాశి సమయముల విశాఖకార్తె ప్రవేశం. పూర్ణజలరాశి అతివృష్టి. నవంబరు 9, 10, 11 తేదీలలో చంద్రుడు, గురులు మీనజలరాశిలో సంగారంబలన వర్షసూచన.

నవంబరు తిథులు

10 శని ద్వాదశి రా 7-56 గం వరకు
11 ఆది త్రయోదశి రా 7.30 గం వరకు
12 సోమ చతుర్దశి రా 7.34 గం వరకు
13 మంగళ ◯ పూర్ణిమ రా 8.8 గం వరకు
14 బు. బహుళ పాడ్యమి రా 9.7 గం వరకు
15 గురు విదియ రా 10.30 గం వరకు
16 శుక్ర తదియ రా 12.9 గం వరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ది కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులిమిటెడ్ నెల్లూరు

గ్రామస్తుల సౌకర్యార్థమై

31-12-1951 తేది వరకు రెండువందల రూపాయలకు [రూ 200/- లకు] తగ్గకుండా ఫిక్సుడు డిపాజిట్లు అంగీకరింపబడును.

కాలము :			వడ్డీ.
ఒకసంవత్సరము	—	—	3 %
రెండుసంవత్సరములు – అంతకుపైన		—	3½%

—: ఇతర వివరములకు :—

కె. వరదాచారి — సెక్రటరీ.

జమీన్ రైతు

9—11—1951 :: శుక్రవారము
శ్రీ ఖర, కార్తీక శుద్ధ ఏకాదశి

ఆహారక్షామం: ప్రభుత్వకర్తవ్యం

మనదేశ ఆహారపరిస్థితి అత్యంత క్లిష్టంగా వుంది. మన రాష్ట్రపరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది.

ఈ యేటికీ యిప్పటినుంచి కొత్తపంట చేతికొచ్చేదాకా గాలం కష్టంగా నేవుంటుంది. కొత్తపంటవచ్చినా, సకాలంలో వర్షాలు లేకపోవటంవల్ల—వచ్చేయేటికి యేవిధంగానూ అది చాలదు. వచ్చేయేడు యిప్పటికన్నా క్లిష్టపరిస్థితుల నెదుర్కోవలసివస్తుంది.

ఆహారసమస్యా క్లిష్టపరిణామాలకల్ల, అన్ని మూలలా కాంగ్రెసు ప్రభుత్వాలను నిందిస్తూన్నారు ప్రజలు. ప్రజలలో వ్యాపిస్తూన్న యీ అసంతృప్తిని తొలగించకపోతే ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతినగలదనిగూడ శ్రీ రాజాగారు నెహ్రూగారికు వ్రాసిన లేఖలో సూచించినా యదార్థ పరిస్థితులను వాస్తవికధోరణిలో చిత్రించారు.

యుద్ధానికిపూర్వానికి, యిప్పటికీ చెన్నరాష్ట్రంలో, ఆహారపంటలు పండించే భూమి విస్తీర్ణం 1240 వేల యకరాలకు తగ్గింది. ఇదేసమయంలో కేవలం వ్యాపార పంట భూముల విస్తీర్ణం 4 లక్షల 60 వేల యకరాలు పెరిగింది.

ఆహార పంటభూముల విస్తీర్ణం తగ్గడలమూలమున, యుద్ధానికిముందు 8652 వేల టన్నులు ధాన్యం పంటల్లా, నిరుడు 5875 వేల టన్నులకు తగ్గింది.

యుద్ధానికి పూర్వకాలంలోనే, మన వంటు మనకు చాలక, బర్మా, సయాం లాంటి తూర్పు దేశాలనుండి బియ్యం హెచ్చుగా దిగుమతి చేసుకుంటుండేవారం. ఇక ఆ లాంటపుడు 1939 పిమ్మట రాష్ట్ర జనాభాగూడా నూటికి 20 వంతులు పెరిగిన యీసమయంలో వుత్పత్తి పెరగవలసిందిపోయి. విపరీతంగా తగ్గటం, బర్మాలాంటి దేశాలనుండి అదనంగా దిగుమతులు రాలేకపోవటంవగైరాలన యీ సంవత్సరం పరిస్థితి మరింత విషమిస్తోన్నది.

ఇక ... ముందుకాలం విషయం ఆలోచించే సందర్భంలో ప్రభుత్వానికి ఒక్క ముఖ్య సూచన చేయవలసియున్నది.

ప్రభుత్వం విదేశాలనుండి దిగుమతిచేసే ఆహార పదార్థాలకు గాను వందలకోట్లు వ్యయం చేసేదానికన్నా, మనరైతులు ఆహార పంటలు అధికంగా పండించుటకు ప్రధాన ప్రోత్సాహకంగా, ధాన్యం ధరలను తగినంతగా పెంచుట ఉచితం.

ధాన్యంధరలకన్నా వ్యాపారపంటల ధరలధికంగా వుండటంచేతనే, రైతులదృష్టిలో మార్పేర్పడింది. కావున వ్యాపారపంటలవలెనె ఆహారపదార్థాలకుగూడ లాభదాయకంగాక పోయినా, గిట్టుబాటైన ధరలైనా నిర్ణయించేట్లయితే, ఆహార పంటభూముల విస్తీర్ణం హెచ్చుకాగలదని మా విశ్వాసం.

మరియు ఇంతవరకు అధికాహారోత్పత్తిక్రింద 7 కోట్లరూపాయల వ్యయంచేసింది రాష్ట్ర ప్రభుత్వం. కాని దానికి తగిన ఫలితం లభించలేదనుట సర్వవిదితమే. ఇట్టి దుబారా వ్యయములను తగ్గించి, వ్యవసాయకోరమట్లు భూసారమును పెంచుటకు యెరువులను, విరివిగా, చవుకగా రైతులకు సప్లయిచేసే విషయానికి హెచ్చుప్రాధాన్యతనిచ్చేవిధంగా ప్రభుత్వం తన విధానాన్ని సవరించుకొని, రైతులను ప్రోత్సాహపరుచుట అత్యవసరము.

నెల్లూరు ముచ్చట్లు

—విమర్శకుడు.—

వర్షం:— నిన్న యీ దినం కొద్దిపాటి వర్షాలు. ఆకాశం మేఘావృతంగా వుంది.

దానం:— స్వర్గీయ తుమ్మల కేసురెడ్డిగారి జ్ఞాపకార్థం యికరా గాకపోయినా, 60 అంకణాలు—కాదు, 40 అంకణాల యీడ్ల జాగాను, రోగుల క్వార్టర్సు నిమిత్తం కామారెడ్డివైద్యశాలకు దానం చేసిన రెడ్డిగారి పుత్రులు వెంకటాద్రిరెడ్డి, దొరస్వామిరెడ్డి, దశరథరామిరెడ్డిగారలు ప్రశంసనీయులుగదా! పితృవాక్య పరిపాలన అంటే సాధ్యమా!

రాంగ సారాయి:— కాపుకు సారాయితో పట్కేట్ చేసి కొన్నందున తాగినవారు వరతలో కానికి ప్రయాణం కొనుకున్నారట. ప్రొహిబిషన్ పోలీసు అసలు పోలీసులో కలిసిపోయిన తర్వాత అంటీ బ్లాక్‌మార్కెటింగ్ పోలీసులాగా నిద్రలోవున్నది తాగుడు విషయంలో

హొండీలవారి:— జిల్లా వరో సేల్ కో. ఆపరేటివ్ స్టోర్సు హోండీలవారి పద్ధతికి ముగ్ధులై రు 51 లు పంపి తన్ను సభ్యుడుగా చేర్చుకొమ్మని సభ్యరహితసభ్యో హిందూముస్లిం సభ నిర్మాత బిందు మాధవరావు దరఖాస్తు పెట్టుకుంటే కార్యసంఘం తిరస్కరించిందట. ప్రోత్సహించడానికి బదులు నిరుత్సాహపరచడం తప్పుగదా!

కాలజ్ఞానతత్వాలు

—రామానాయుడు.

రామచంద్రారెడ్డి

వెనకకాలమునకె పనికిరానటువంటి
రామచంద్రరెడ్డి, లాభమేమి?
కాలచక్రమెట్లు గతి వెన్కతిరుగురా?
విశ్వదాభిరామ వినర వేమ॥

పార్టిలేదు, నియమబద్ధమేమియులేదు
పెద్దలేదు, దీన్కి పిన్నలేదు
ఇండిపెండటంటె 'యేతిమతం'బన్నట్లు
విశ్వదాభివేమ వినర రామ॥

ఈ జమీందారట, తన క్రిందిరైతుల
పీల్చి పిప్పిజేసి ప్రేల్చునంట,
ప్రజలకెట్లు యితను ప్రతినిధియగునురా?
విశ్వదాభివేమ, వినర రామ॥

యుకరమునకు తొంబదిచ్చెడి శిస్తట,
పలికితేను తన్ను బడతడంట,
పార్లమెంటు కెట్లుపంపుదు రితనిని?
విశ్వదాభివేమ వినర రామ॥

* * *

పొన్నలూరు పీరారెడ్డి

దేశదేశములను తిరిగి ఆర్జించాడు
కాని ప్రజలసేవ కాస్తగూడ
చేయలేదు, ధనము చిల్లిగవ్వివలేదు
విశ్వదాభివేమ, వినర రామ॥

గూడూరు కాలేజిగూర్చిన కృపలేదు
అడ్డుగూడ బెట్టినాడొ యేమొ?
యేమి సేవజూచి యెన్నుకోమంటారు?
విశ్వదాభివేమ, వినర రామ॥

[8 వపేజీ కొరవ]

నికి తగిన విచారణ జరిపి యున్నది. రాబోవు పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయాభివృద్ధి, పరిశ్రమల పెంపుదలకు ఎంతో అవకాశం ఏర్పాటైయున్నది. అందువల్ల కాంగ్రెసు పూరలే కూర్చున్నదని ఎట్లా అంటారు?

మద్యనిషేధం అమలులో కొన్ని లోపాలు లేకపోలేదు. కాని విద్యాలయాలు, విజ్ఞానకేంద్రాలు, ప్రభుత్వ చట్టాలను వుల్లంఘించడం మొదలు పెడితే ఏ ప్రభుత్వమైనా ఏమి చేస్తుంది? బీదసాదలు ఆర్థికంగా బాగుపడుటకు, సంఘం నైతికంగా పురోభివృద్ధి చెందుటకు వుద్దేశింపబడ్డ మద్యనిషేధం విషయంలో ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించి వుంటే అది విజయవంతమయ్యేది. దాని ప్రసక్తి ఎత్తుకోకుండా ప్రభుత్వాన్ని విమర్శించడం అన్యాయంగాకలదు.

అందువల్ల వ్యక్తిగతంగా ఎవ్వరూవచ్చి ప్రజలకు పూచీ పడలేరు సహాయంగూడా జరగదు. వారి మాటలకు మధ్యపడి పొరపాటు పడితే తర్వాత చింతించవలసివస్తుంది. ప్రభుత్వ ప్రతిష్ఠయులు ఎంతసేపటికీ నోరంతటలుగావున్న లోపాలను కొండంతలుగా చేసిచెప్తారేగాని. వాటి సాధక బాధకాలవిషయం ప్రస్తావించరు. వాటిని సక్రమంగా తెలుసుకొన్నప్పుడు ప్రభుత్వంపట్ల ఎవ్వరుమాత్రం సానుభూతి వహించకుండా వుండగలరా?

చోడవరం డి॥ ము॥ కోర్టులో

O. P. No. 26 of 1951.

తాటికొండ బుచ్చిసుబ్బారావు —పిటీషనరు.

యినపత్తి బుచ్చివెంకట సత్యనారాయణవగయిరా —రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు:— ఇందువల్ల సమస్తమైనవారికి తెలియజేయునదేమనగా:— యీ నెంబరు పిటీషనరు యీ కోర్టు ఫైలు O. S. No. 19 of 33 డిక్రీబాకీ వసూలుచేసుకొనుటకు Succession Certificate ఇప్పించమని పిటీషను దాఖలు చేసెను. గాన అందుకు ఎవరికి ఏమిఆక్షేపణలు వున్నను వారు 19—11—1951 తేదిన పగలు 10 గం॥కు యీ కోర్టుయెదుట హాజరై మనవి చేసుకోవలెను.

—గొట్టిముక్కల రామచంద్రరాజు,
పిటీషనరు అడ్వొకేట్.

మాచ్యాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 174 of 1951.

పాలెం రామయ్య ... —వాది.

అన్నా తిరువెలయ్యవగైరా —ప్రతివాదులు.

యీ నెంబరుదావాలో 2-వ ప్రతివాదికు పాలెం మస్తాన్‌కు దావాసమన్లు పంపగా దావావిషయం తెలుసుకొని రిటర్న్ చేయుచున్నాడు. 2-వ ప్రతివాది నోటీసుకొరకుగాను 16—11—1951 తేదికి వాయిదా వేసినారు. ఏదయినా ఆక్షేపణవుంటే 2-వ ప్రతివాది హైకోర్టు వారి యెదుట 16—11—1951 తేది పగలు 11 గం॥కు తెలుపుకోవలెను.

—మంత్రివాది చిన్న వేమయ్యపంతులు,
వాది వకీలు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

... ఆవ్యాధి మంచి మిమ్ములను వినుకొలు చేస్తారు. ... వరకరంగేలు. ... రు 7/- లు.

బొమ్మా వేకవులు,
పక్షవాత (స్పెషలిస్టు) – ... – నెల్లూరు.

మంచి కాఫీ

★

రుచికరమైన నరహా్‌స్ కాఫీపొడి, గింజలు ప్రత్యేకంగా తెప్పించి వుంచాము. ఒక్కసారి సేవించిన దాని శ్రేష్ఠత మీకే తెలియగలదు. నరహాస్ కంపెనీవద్దు — గాంధీ గుర్తుగల కవర్లలో మాత్రమే అసలు నరహాస్ దొరకును.

అన్నదాత వెంకటచలమయ్య
బాపూస్టోర్సు
రాజుతోట – నెల్లూరు.

In the Court of the District Munsif, ADONI.

O P. No. 9 of 1951.

In the matter of the debt of late Mallari Yellappa.

1. Mallari Yenkappa 2. Mallari Pakkiranna 3. Mallari Kistappa 4. Mallari Thimma Reddy 5. Mallari Jayamahadevappa 6. Mallari Narasamma (Minors 3, 4, 5 by their Natural Gaurdian and mother Narasamma)

—Petitioners

1. Mallari Chintanna 2. Mallari Shanmukhappa—Respondents.

Take notice that the above petition filed by the petitioner Mallari Yenkappa and five others for the grant of a Succession Certificate under the Succession Certificate Act to recover the sum of Rs. 2239/- being the claim amount from the Oriental Government Security Life Assurance Company Ltd., belonging to late Mallari Yallappa of Yemmiganur who died on 29-8-49, stands posted to 23-11-51 (23rd November 1951), for hearing.

If you have any objections file your objections personally or by a lawyer on the said day failing which the matter will be disposed off in your absence exparte.

H. Sathyanarayana Rao,
Advocate for the Petitioners.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

O. S. 147 of 1937 E. P. of 1951.

కలిదాపులపాటి రాజ్యలక్ష్మమ్మ —(వాది) - పిటీషనరు.

గొడుగుల లక్ష్మీనరసింహమూర్తి—రెస్పాండెంటు.

పిటీషనరుతరఫు వేలంవాడవలసిన రెస్పాండెంటు గా॥ స్థిరాస్తి వివరము:— గుంటూరు జి॥ ప్రత్తిపాడు సబురిజిస్ట్రారు ఇలాకా కొమ్మూరుగ్రామం గా॥ డి॥ రు 325/10 రు, రు 59—12—0 లు శిస్తుగల యు 15—94 ట్లు మెట్ట యీనాంభూమి. వేలంవాయిదా 19—11—1951 తేది.

—నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి,
పిటీషనరు అడ్వొకేటు.

జమీన్ రైతు

సంవత్సరం చందా	10—0—0
అర్ధ సంవత్సరం చందా	5—0—0



తలకొక ప్రణాళికతో, పరస్పర విరుద్ధ ఆశయాలతో స్వతంత్రులు ప్రజలకు ఒరగబెట్టబోయే దేమిటి?

కాంగ్రెస్ వ్యతిరేక పక్షాల ప్రచార నిజస్వరూపం

★

రాజకీయజ్ఞుడు

ఎన్నికలొచ్చినా అంటిస్తుంటరు! చేతిలో బాకీ చందగడ్తుంటరు! ఇంటి వరిలో ధాన్యం వుంటేనే బయటకు తీస్తరని కాబోలు, మన రెడ్డాడ రాజమండ్రిరెడ్డి, పొన్న ఘాట రాఘవరెడ్డిగారు స్వతంత్రపార్టీ రక్షణ పంపకమంటూ ఓ దావిని వెంటవెంట కొన్నాళ్ళు తిరుగుతూ తిరుగుతూనే అకస్మాత్తుగా పోటీ! చెయ్యట్లో ఆపరిది విస్మృతమయిన దున్నాక ఆయనకెన్ని ఓట్లు ఎలా వస్తాయో కర్తాకర్మ క్రియా! మనకు మాత్రం ఆశ్చర్యమేమీ లేదు.

మీ కెందుకేనని ఎన్నికల బరిలో దిగారో చెప్పలేదాయన. చేతనయిన మొదటి దున్నమన్నారట్లా, దున్ను ఎన్నటికో కైలాసాన్ని అదిలేశాడా దాడిపడ్డ రాజమండ్రిరెడ్డి. ఎన్ని ఘాట రాఘవరెడ్డిగారు స్వతంత్రపార్టీ రక్షణ పంపకమంటూ ఓ దావిని వెంటవెంట కొన్నాళ్ళు తిరుగుతూ తిరుగుతూనే అకస్మాత్తుగా పోటీ! చెయ్యట్లో ఆపరిది విస్మృతమయిన దున్నాక ఆయనకెన్ని ఓట్లు వస్తాయో, స్వతంత్రపార్టీ రక్షణ పంపకమని మాత్రమే అన్నార

ఎలక్షన్ సన్నాహాలు

[7 వ పేజీ కొరవ]

పాయగా పుట్టినవారు కేవలం అభ్యర్థిగా నిలబడరాదని ప్రచారం చేశారు. పేరుగా ఇప్పుడు కేవలం అభ్యర్థిగా శాసనసభకు ఒకన్ను ప్రత్యేకంగా నిలబెట్టుకున్నారు. కూడా నియోజక వర్గమంటే కేవలం వారిదిగా కాదుగదా! అన్ని కులాలవారూ వున్నారు. వీరితోపాటే తక్కిన కులాలవారూ అను కుంటే వీరి అభ్యర్థి ఎక్కడుంటాడో! అసలు ఏ అభ్యర్థి అయినా వచ్చేదానికి వీలుం టుందా? ఎన్నుకోబడిన అభ్యర్థి తనకులానికి, వర్గానికి చెందవుంటాడో వారికి పని చేసుకోవలసిందేనా? రాజకీయాలలో ఇంత కంటే సంకుచితము, అనాగరికము చేరో టుండదు. అందరూ కలిసి తమ ప్రతినిధి నెన్నుకోవడం సులభంగా వుంటుంది గాని. వున్న కులాలవారందరూ తలవొక అభ్యర్థిని పెడితే, ఆ నియోజకవర్గములో అరాజకం తప్ప వేరొకటుండదు. అందువల్ల కులతత్వా లకు, వర్గ ప్రాబల్యాలకు తావివ్వకుండా, అందరూ కలసి తగిన అభ్యర్థిని నిర్ణ యించుకొని, వారిని బలపరచడం న్యాయంగా, ధర్మంగా, సభ్యతగా వుంటుంది.

శ్రీనివాసులురెడ్డిగారు వారికి నచ్చచెప్పి కాంగ్రెసు అభ్యర్థికి పనిచేసేట్టు ప్రోత్స హించ వలసిందిగా కోరుకున్నాము.

కావలిలో దశయ్యకు మంచి అవకాశాలు

కలాల దశరథరామరెడ్డిగారు తీవ్రంగా పనిచేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఏ కక్షిలోనూ కూడా కాంగ్రెస్ ప్రత్యర్థి రావడం కల్ల.

బాణాల అబ్బయ్యరెడ్డి రామకృష్ణారెడ్డికి పనిచేస్తున్నాడని, టంగుటూరు నుంచి ఈ శాసనసభ ఒకటే పుకారు.

అబ్బయ్యరెడ్డి ఏ కారణంవల్లనైతే నేమి రామకృష్ణారెడ్డిని స్థానికంగా బలపరుస్తుండిన మాటమాత్రం నిజం. కాని ఇప్పటి ఎన్నిక లకు సంబంధించినంతవరకు అబ్బయ్యరెడ్డి రామకృష్ణారెడ్డికి మాట ఇవ్వడంగాని, పని చేయడంగాని జరగలేదంటారు. పైగా అతను రామకృష్ణారెడ్డికి పనిచేయబోవడం లేదని, కాంగ్రెస్ అభ్యర్థినే బలపరచగల డని ఒకవార్త. అందువల్ల టంగుటూరులో పూరుపోశాడనే పూర్వాగాధపు పుకార్లను విశ్వసించవద్దని మా కోరిక.

ఇటువంటి పరిస్థితి ఇలా వుండగా ఇక రామకృష్ణారెడ్డిగారికి జనబలమెక్కడిది? ఆయన గతేదెక్కడిది?

కోవూరు నియోజకవర్గంలో తనబల మంతా కమ్యూనిస్టుల చేతిలో, కోవూరికుల్లో ... కమ్యూనిస్టు బస్వారెడ్డి కంకణం కట్టుకు సహాయం చేసేటట్టు, కాని నియోజకవర్గంలో నిలుచుకుంటు రైల్వే లేబర్ ఓట్లు కమ్యూనిస్టులు రామకృష్ణారెడ్డికి ఇప్పించ బోట్లు అనుకున్నారట కాని నిలుచుకుంటు లేబర్ మాత్రం పాలిటిగా రామకృష్ణారెడ్డికి ఇవ్వరుగదా! ఎన్ని సంఘాలు, ఎన్ని ఒప్పం దాలు, ఎన్ని రాయబారాలు, సంప్రతిం పులు జరిపినా రామకృష్ణారెడ్డిగారికి ఏ మాత్రం అవకాశముండదు.

అసలు అభ్యర్థుల గుణగణాలనుగూర్చి కొంతచర్చిద్దాం.

రామకృష్ణారెడ్డి ఒక్కడే ప్రజాసేవకు డని, తక్కినవారు కాదని, ఆయన పేద ప్రజల ప్రతినిధియని, ప్రజాసేవలో ఆస్తి అంతా త్యాగంచేశాడని గొప్పగా ప్రచా రము చేస్తుంటారు ఆయన సంపాదకత్వాన వెలువడే 'ప్రజారాజ్యం'. ఇందులోని యదార్థం జిల్లాలోనివారికి తెలిసినా బయట వారికి ఏమి తెలుస్తుంది?

రామకృష్ణారెడ్డి 1942 లో జైలుకుపోతే దని ఎవ్వరంటారు? కాని అందులో ఏదా త్రిం ఆస్తిపాస్తులు పోగొట్టుకున్నది లేదు గదా! అదినుండి (ఆ) నాన రాజకీయాలు ప్రాగ్రరాజకీయాలుగా వుంటున్నాయేగాని, అంకితానికి. సంఘానికి ఉపకరించేదిగా లేవు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా మూడు నాలుగుసార్లు ప్రయత్నంచేసి మొందుకు వచ్చాడు. అందులో తాను అధ్యక్షుడుగా వ దానికి జిల్లాఅంతా ప్రదక్షిణాలు చేయడం, ప్రతిపక్షునిదగ్గరకు తిరగడం, తనకు అను కూలంగా వుండేవారు ఎన్నుకోబడుటకు సహాయం చేయడం—

తాను జిల్లాబోర్డుఅధ్యక్షుడుగా ఎన్నుకో బడుటకు జిల్లాఅంతా తిరిగి పనిచేసుకోవడం, రంగాగారిని ప్రాధేయపడి అక్కడక్కడ రెండుసీట్లు దెబ్బకొట్టడం, రంగాగారు సహా యము చేయనిచోట ప్రకాశంపంతులుగా రిని పట్టుకొని చేయించుకోవడం, చివరకు తాముకోరినట్లు తనతోకూడా తన వా రంటూ ఆయిదారుమంది లేకపోవడం మెజా రిటీ లేకపోయినా తన్ను అధ్యక్షుణ్ణిగా నిలించ లేదని రంగాగారిపైన అలగడం—

పి. సి. పి. సభ్యులుగా తన వర్గంవారు వచ్చుటకు కాంగ్రెస్ సభ్యత్వంపైన వందలు కేలరూపాయలు తగలెయ్యడం ఇదీ రామ కృష్ణారెడ్డిగారి గత రాజకీయ చరిత్ర. ఇందులో ప్రజాసేవ ఎంతవుందో, త్యాగం ఎంతవరకువుందో పాఠకులే గ్రహించుదురు గాక!

జిల్లాలో ఎన్నో సమస్యలు పుట్టుకొన్న వయ్యాయి. కాని ప్రజాసేవకుణ్ణని చెప్పు కునే రామకృష్ణారెడ్డిగారు ఏవిషయంలో నైనా పనిచేశాడేమో చెప్పరుమండి! కరువు జిల్లాలో పలుచోట్ల కమ్యూనిస్టు హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలకు ప్రజలంతా భీతా వహులై వున్నారు. ఆ సమయంలోనైనా వారిదౌర్జన్యానికి గురియైన ఒక్కప్రదేశాని కైనా పోయివచ్చాడా? పైపెచ్చు అదిసమయ సమయంలో గొంతులుగోసే కమ్యూనిస్టులను తన పత్రికద్వారా సమర్థించాడు.

ఈవిధంగా ప్రజాసమస్యలలో ఎలాంటి తోడ్పాటూ కలుగచేయకుండా, ఈనాడు ప్రజలను మోసంచేయుటకు ప్రజాసేవకు డ్డని చెప్పుకోవడం, తనకు సర్వస్వమూ ధారపోశానని ప్రచారం చేసుకోవడమూ హాస్యాస్పదంగాదా! ఈనాటికైనా ప్రజలు వీరి ప్రజాసేవనుగూర్చి యదార్థాన్ని గ్రహిం తురుగాక.

కలాల దశరథరామరెడ్డి విద్యాధికుడు, యోగ్యుడు, కాంగ్రెస్‌వాది. జైలుకు వెళ్ళి వచ్చిన సత్యాగ్రహి. కో ఆపరేటివ్ బ్యాంకులాంటి సంస్థలద్వారా ప్రజాసేవ చేస్తున్న వ్యక్తి. ఇదిగాక ఒక బలమైన రాజకీయపార్టీ అభ్యర్థి. ఆ విషయం ముఖ్య ముగా గమనించాలి. అలాంటివారికే అవ కాశమిచ్చి, వారికే అభ్యర్థులనుగా ఆ నియోజకవర్గం ఓటర్లు ధర్మమై యున్నది.

నెహ్రూకు 'జమీన్ రైతు' టెలిగ్రాం

——:o:——

జమీన్‌రైతు పత్రికాధిపతులు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు కాంగ్రెస్ కేంద్రమంత్రిత్వం జిల్లాలో జరుగవలసిన మార్పులను గురించి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూకు యీ క్రింది టెలిగ్రాం పంపిరి.

సెలెక్షన్లలో జరిగిన మార్పులవల్ల నెల్లూరు జిల్లాలో అనిర్వచనీయమైన విషమ పరిస్థితి యేర్పడుతున్నది. కాంగ్రెస్ కేంద్రమంత్రిత్వం కనీసం నెల్లూరు ఉత్తర పార్లమెంటుకు రాఘవయ్యను, దక్షిణ పార్లమెంటుకు కోదండరామరెడ్డిని నియమించండి. మరియు కాళీ స్థానములు భర్తీ చేయుటకు, ఇంకా అవసరమైన సర్దుబాట్లు చేయుటకు సర్వాధికార ములతో మీ ప్రత్యేక ప్రతినిధిని పంపండి లేదా స్థానిక జిల్లానాయకులతో సంప్రతించి వ్యవహరించుటకు సంజీవరెడ్డిగారికైనా అధికారమివ్వండి. కోల్పోయిన బలము, ప్రతిష్ట లను తిరిగి కాంగ్రెస్ పొందాలంటే పై రెండు చర్యలు అత్యవసరం. లేనిచో అవాంఛ నీయమైన విపత్తు సంభవించునని మా అభిప్రాయం.

స్వతంత్ర అభ్యర్థుల రంగు!

[6, 7 పేజీల కొరవ]

కంట్రోళ్ల్ల ప్రక్షాళన చేస్తారు. కంట్రోళ్ళు వచ్చిన్న అసలు ఉత్పత్తి తక్కువైనపుడు పుద యిస్తుంది. స్వతస్సిద్ధంగా ఆహార విషయంలో మనది తరుగుదేశం. దానికి తగినట్టు సమృద్ధిగా పండే ప్రాంతాలు పాకిస్థాను భాగానికి పోయ్యాయి. దాని పర్యవసానంగా ఆహారపదార్థాలు ఎంతో లోటయ్యాయి. ఈ సందర్భంలో వున్న పదార్థాల్ని అందరకు సమానంగా పంచాలగదా! ఆ పంచడంలో అచ్చటచ్చట లోపాలు లేకపోలేదు. పరిపాల నలో వచ్చే చిన్న చిన్న లోపాలను అసలు ఆశ యానికి ముడిపెట్టడం న్యాయంగావుంటుందా? ఇప్పటికీ తిండిలేక చచ్చిన సాద్యశ్యం ఒక్కటి కనుపించదు మనకు. దానికైనా మనం ప్రభుత్వాన్ని హర్షించాలె. జాతిసైతికంగా దిగజారిపోయింది. స్వార్థాపేక్షతప్ప, సంఘ శ్రేయస్సు ఎవ్వరికీ పట్టడంలేదు. ప్రక్కన నిలువున ప్రాణంపోతుండినా చూస్తుంటారు గాని, గింజ దాచిపెట్టిన కర్కశత్వం మన ప్రజ లకు అలవడింది. నీరుబట్టిక్కే పెద్ద మనుష్యులు కూడా ఆహారంలాంటి ముఖ్య విషయంలో కూడా పైధ్యానికి దిగుతున్నా రంటే పామాన్యుల సంగతేమిటి? ఇలాటివాటివల్ల కంట్రోళ్ళు తీసివేస్తే ప్రజా జీవనం మరింత దుర్భరమౌతుందేమోనన్న భయ ముతో బాధ్యతగల ప్రభుత్వం వాటిని తీసివే యుటకు సాహసించలేదు.

ఇక దూది - గుడ్డ విషయములో ప్రజలకు సందుగ చేస్తామంటారు. ఆ సందుగను ఈనాడు నెహ్రూప్రభుత్వమూ చేయగలదు. కాని ఒక్కటి గమనించండి. తనవ్యాపారానికి అడ్డు తగులుతుందనుకొనే, బ్రిటిష్ ప్రభుత్వం పారిశ్రా మికంగా మనల్ని పాతాళానపుంచింది. ప్రతి వస్తువుకూ మనం అమెరికాలాంటి ఇతరదేశాల మీద ఆధారపడవలసిందే! ఇప్పుడు ఆహార పదార్థాలకుకూడా ఇదేస్థితి! ఇతరదేశాలనుండి మనం వస్తువులు తెప్పించుకోవాలంటే వాని ఖరీదులు నాణాల్లో చెల్లించాలి! అది మనకు ఎక్కడనుండి వస్తాయి? మనం ఉత్పత్తి చేసే కొన్నివస్తువులను ఆ దేశాలకిస్తే మనకు డాలర్లవంటి విదేశద్రవ్యాలు లభ్యమౌతాయి. దానివల్లనే మనకు కొంత యిబ్బంది అయినా గుడ్డను యితరదేశాలకు యెగుమతి చేయవలసి వచ్చింది. అదీగాక మనం గుడ్డ ఇవ్వనిదే జనప నారలాంటి ముఖ్యవస్తువులను మనకు యివ్వ నంటుంది పాకిస్థాన్. ఈ పరిస్థితుల్లో ఏప్రభు త్వమైనా ఏమిచేస్తుంది? బాధ్యతలేకుండా ఎన్ని వాగ్దానాలయినా గావించవచ్చు. కాని ప్రయోజనం?

కార్మికుల దుర్భర స్థితి అంగలార్చుచున్నారు ఈ నాయకులు. కాని మైనా కార్మికుల కనీస వేతనాల నిర్ణయంలో వీరు కార్మికులకట్ట ఏ మాత్రం సానుభూతి చూపారో చెప్పమనండి! ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవసాయ సంస్కరణలకు, వ్యవసాయ కూలీల నిర్ణయా

—కొరవ 11 వ పేజీలో

B-146 EKCO RADIO

డ్రై బ్యాటరీసెట్ 5 వాల్వులు



డ్రై బ్యాటరీతో సహా

రూ 400/- లు

సాయినాథన్ & కో.,

ట్రంకురోడ్డు — నెల్లూరు.

HIS MASTER'S VOICE

-: గమనించుడు :-

సరసమైన ధరలతో సకాలమునకు రేడియోలు రిపేరుచేసి యివ్వబడును.

ఊసుపోక...

"ఎక్కడ నిలబడుతున్నారు?"

ఇదీ కారసిల్ల గారి తదుముకోకుండా అడిగే మొదటి ప్రశ్న!

పరిమంచిలోనూ కొంచెం తలదెయ్యకు తిరగాలని అనుకొనిగాని, లేక ఆలా తలదెయ్యకు తిరగడం ఇటీవలనే మొదలుపెట్టివుండిగాని, లేక అట్లు తలదెయ్యకుతిరగటం బాగా వేర్చి వుండిగాని—వున్న వ్యక్తులిద్దరు రోడ్డుమీద ఎదురైనపుడు అడిగే తొలిప్రశ్న ఇది తొలిప్రశ్న!

+ + +

తొలిప్రశ్న అడగటంఅనేది మనలో ముఖ్యముగా ఆంధ్రులలో అభ్యాససిద్ధంగావున్న అలవాటు. మనిషికి మనిషికి మధ్యవుండవలసిన అప్యాయతను పరిదర్శించటానికి ఈతొలిప్రశ్న ఒక ఉపాయనం. కాని, కొన్ని సార్లకుతలక్షణాలు వంటబట్టినవెనుక ఈఅలవాటు మోటు అయింది. అది 'హ్యావిట్' కాదని విసర్జించి, మనిషికి మనిషి దూరంఅవడం చేర్చుకున్నాడు.

ఇక ఈ తొలిప్రశ్న అడగటంలోకూడా కొన్ని బుర్రుభేదాలున్నా లేకపోలేదు.

సాట్లకాలంలో ఇద్దరు తారసిల్లితే "సాట్లు అయిపోయాయా?" "నీపుబాగాపాడిచిందా" "సాపెసిందా" అని అడుగుతారు. కోతల కాలంలో, "కోతలయ్యాయా" అని "గింజలు కాగారాలాయా" అని ప్రశ్నలు అడుగుతారు.

ఇలాగే, ఎండాకాలంలో "డొరగాయల య్యాయా" అని వానాకాలంలో "ఇల్లు తిరగ వేయించారా" అని పండగలోజుల్లో "అల్లుడు వచ్చాడా" అని అడుగుతారు.

అయితే, బుతు ప్రత్యేకత ఏమీలేనికాలంలో కూడా ఈ కుశలప్రశ్న వేయకుండా పూరుకోరు.

అయిదుమోద తోచక మూర్ఛన్నమనిషిని చూచి, "కూర్చున్నారా" అని, చెంబట్టుకుని బహిర్దేశానికి పోతున్నవాణ్ణి నిలబెసి, "ఊరు బైటకు వెడుతున్నారా" అనికూడా అడగక మానరు. ఏప్రశ్న వెయ్యడానికి వీలులేకపోతే "కులాసాగావున్నారా" అనో, లేక చిరునవ్వు నవ్వి, కనీసం పళ్లు బైటపెట్టకుండాసైగా పూరుకోరు.

ఇది మనవారి సాంప్రదాయం!

+ + +

'ఎన్నికలు' అనేవికూడా ఒక విధమైన బురువుశే! విద్యార్థులకు పరీక్షలువచ్చినట్లు, ఇవి ప్రజలకు పరీక్షల్లా పైబడుతూవుంటాయి.

పీటిల్లోకూడా మానికాలు, తద్దినాలు, సంవత్సరీకాలు, పంచవర్షికాలు, దశవర్షీకాలు కూడా వున్నాయి - కొన్ని అకస్మాత్తుకాలు, ఆ కాలాలుకూడా లేకపోలేదు -

ప్రస్తుతం పంచవర్షికంగావచ్చిన పీటి ఎన్నికల బురువు సందర్భాన్ని బట్టికూడా, కాలానుగుణమైన కుశలప్రశ్నలు రాకతప్పదు; వస్తూవున్నాయికూడాను... మచ్చుకొన్ని...

"ఎక్కడ నిలబడుతున్నారు?"

"కాంగ్రెసా? లేక ప్రజాపార్టీయా?"

"టిక్కట్టు ఇచ్చారా?" (అంటే సాధారణంగా "కాంగ్రెసు టిక్కట్టు ఇచ్చారా?" అనే భావం) కాంగ్రెసు టిక్కట్టు దొరకనట్లయితే, ఆ పెద్దమనిషి కెంతనే అనేస్తాం... "ఆ టిక్కట్టు ఇవ్వకపోతే, ముఖం లో చేరకాను" అని - ('ముఖం' అంటే ప్రజాపార్టీవారి 'గుడిసె' అని భావం) "ఆ ముఖంతోటి రాని ద్యాకపోతే..." అని మళ్లీ ప్రశ్నవేస్తే అపెద్ద మనిషి-

"ఆ టిక్కట్టూ దొరక్కపోతే, ప్రైవేటుగా టిక్కట్టు వుండనేవుంటినా..." అంటాడు- ("ప్రైవేటు టిక్కట్టు" అంటే "ఇండిపెండెంటుగా నిలుస్తాను" అనిభావం-)

మొత్తంమీద ఈ ఎన్నికలరోజుల్లో ఇలాంటి సంభాషణలు, ప్రశ్నోత్తరాలు పరుగు తుప్పని వేలంతూవుంటాయి-

చిక్కేం ఏమంటే- "పెడితే దిందు; పెట్టక పోతే ద్రోహం"అన్న సామెతగా, అందరి విషయమూ కాంగ్రెసు మీదికే రేగుతూవుంటాయి మంచికీ, చెడ్డకీ, కాంగ్రెసు ఒక్కటే మూలం అవుతూవుంటుంది- కాంగ్రెసువాడికి, కాంగ్రెసేతరుడికీకూడా కాంగ్రెస్సంటే అదొక విధమైన అక్కస్సు!

అయితే, ఈ అక్కస్సును అక్కస్సుగా అర్థంచేసుకోకూడదు. దానివెనుకాల చాలా రకాలైన స్వార్థాలున్నాయి-

కాంగ్రెసువాడికి కాంగ్రెసును విమర్శించటం ఒక విధమైన ఘనత; అంటే, కాంగ్రెసులోవుండి, కాంగ్రెసులోవున్న లోపాలను పేరొక్కంటూ, దానిలోవున్నవారందరికంటే, తాను పురోగామితత్వాన్ని పరిదర్శిస్తున్నానే అహంభావము; స్వార్థపరత్వమూను.

పోతే, కాంగ్రెసును వదలివెళ్ళిన అన్యపక్షీయుల తత్వం ఈ సుందర్భంలో తురీ విచిత్రముగా వుంటుంది - చూడండి...

ఇటీవల మదాసును మంత్రివర్గంలోకి కళావారిని చేర్చుకోవటంతో, ప్రజాపార్టీవారికి ఎక్కడలేని అక్కస్సూ పొర్లికచ్చింది. పెంటనే, ఆయన్ను మంత్రిగా చేసుకొన్నవన్ని విమర్శిస్తూ ఒక తీర్మానంకూడాచేశాయ-

కాంగ్రెసువాళ్ళు ఏంచేసుకుంటే, తమకేమో! తాము ఆ పార్టీలోవుంటే, తప్పకదిరుచించుపోతే విమర్శించవచ్చు. పార్టీ వదిలిబైటకు వెళ్లివతిర్కాతే అట్టి తీర్మానంచేయడంలో విశేషంలోపించిన, విద్వేషం బైటపడింది -

ఇంతకీ ప్రజాపార్టీబుద్ధి ఈ విషయంలో ఇట్లు పెడతల పట్టడంచూస్తే...ఎన్నికల జ్వర తీవ్రత అని కొందరు సమాధానం చెప్పుకొని, సంతృప్తిపడ్డారు.

+ + +

కాంగ్రెసు టిక్కట్టుకోసం అభ్యర్థులు "క్యూ"లో నిలబడుతూవుంటే.

ప్రజాపార్టీ అభ్యర్థులపేర్లు ప్రకటించగానే "మాకక్కరలేదు నూకక్కరలేదు" అంటూ కొందరు ప్రకటనలు చేస్తున్నారు.

మరో ప్రజాపార్టీకి అభ్యర్థులు దొరక్కవేస్యాపింగుకు వైలుదేరుతున్నారు.

సోషలిస్టులు తమ సభ్యులు దొరకనిచోట్ల ఇతర పార్టీవారిని బలపరచ్చామని అనుకుంటున్నారు.

కమ్యూనిస్టులు. ఇంకా రంగు రెయ్యారుచేసుకుంటున్నారు; ఆ ఎర్రరంగును ఎరుపో పుబ్బనుకారో, ఎవరు పులిమించుకుంటారో ఇంకా పూర్తిగా వైలుపడలేదు.

కాలగ్రెసుకు, తదితర పార్టీలకు, అభ్యర్థుల నియామకంలోనే ఇంతి వ్యత్యాసం ఏర్పడుతూవున్నదంటే- మనం తెలుసుకోవలసిన రహస్యం ఒక్కటే!

కాంగ్రెస్సంటే ప్రజలకు విశ్వాసం వున్నదని. ఇతరపార్టీలంటే. విశ్వాసంలేదు సరికదా, భయంకూడా కలుగుతోందని...!!

ఇంతేకాదు: కాంగ్రెసుకువున్న విశ్వాసానికి ఇంకొక బలిలకారణంకూడావుంది,

అభ్యర్థుల పట్టికను మూడుగా ప్రకటించే ధైర్యం ఒక్క కాంగ్రెసుకేవుంది. కాంగ్రెసు జాబితా ప్రకటితమైతేనేగాని, తమ అభ్యర్థులను ప్రకటించవలని ఆ ధైర్యం, మిగతా పార్టీలవారిని ఎన్ని దాగుడుమూతలాడిస్తూన్నతో ఇమనించినట్లయితే, పాపి ఆత్మవిశ్వాసం మనకు అర్థమవుతుంది!!

ఈ పరమసత్యాలు కాంగ్రెసుతో పోటీ చేసే ఇతరపక్షాలకు తెలియకపోలేదు...తెలిసే వారు పోటీకి కచ్చలు కడుతున్నారంటే, అది కేవలం అక్కసుదీతకాని, ఆత్మవిశ్వాసంచేత కాదనేది నిజం.

అయితే, ఏమనుకులే, సరియైన జాతి యెద్దులు అరకకడితే అద్దంగా నెలుక్కపోతూవుంటాయి దున్నుకోని కప్పలు కీచురాయిలు కూస్తూనే వుంటాయి. అయినా ఎద్దులు తొణకవు, బెణకవు, అని ఇంభీరంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు పోతూనేవుంటాయి.

కాంగ్రెసు కాడిని ధరించిన ఎద్దుల జత ఎంతసునంగా ముందుకు వెళుతుందో మనమనించాలి-అందులోనే అపారరహస్యంవుంది!

లోకాలోకనం

(2 వ పేజీతరువ)

కాగా, పీటిసంతవరకు దానిని దూరంగా వుండటం మంచిదని. ఒక అభిప్రాయం బలపడుతున్నట్లు తేలిపోతుంది.

అందువల్లనే ఆయా వివాదగ్రస్త కేంద్రాలు తమలోతామే పీటిసంతవరకు వివాదపరిష్కారము చేసుకోవటం ఉచితమనే అభిప్రాయం కూడా వృద్ధిఅవుతున్నది.

అంటే, తాత్కాల్యా చూచిస్టయి. అమెరికా, రష్యాలలో వీటూటూవికూడా వెంద కుండా తమ పరిధిపత్తిని తాము కాపాడుకుంటూ వుండాలనే అభిప్రాయము ఆయా కేంద్రాలలో బలపడుకున్నదన్నమాట ఈ అభిప్రాయాన్ని పెపూర్తి విధానంగా ఈరకే బయటికి వెల్లడయింది - అయితే, ఇది కాంతి కాముకే కాలచే తలబలించికాంతలూనికి ఇంకా కొంతకాలంపడుతుంది; మరికొంత కాలంలో ఈభావం బలపడుతుంది-అంటే మాడోతూటం ముఖ్యంగా వైలుతెలుతుందన్న మాట!

విక్యరాజ్య సమితివంటి మహాసంస్థ తీనితం పోటివరకు వ్యర్థమైపోయిన కారణంగా కాంతి దూరమవటం మాత్రమేగాక, ప్రపంచకేంద్రాలు ఇంకా కూటాలు, వర్గాలుగా చీలిపోయే ప్రమాదంకూడా వీర్పడబోతున్నదన్నమాట!

కాగా, పారిస్‌లో సమావేశం అవుతున్న వివిధకేంద్రాల ప్రతినిధులు, సమితికి పట్టిన ఈ పాడుకోరోగానికి, కాన్నుడుపలరకు మూలకారణమైన జబ్బుకు సరియైన మందువేసి, దానిని ఈ నాటి నిరుపయోగజీవితంనుండి ఉద్ధరించి, సదుపయోగకరంగా మార్చాలి -

విక్యరాజ్యసమితి యెదుటవున్న 60 వైచిలుకుల తీర్మానాల చర్చలపర్యవసానంగా ఇది ఒనగూడితే అదే పది వేలు! అప్పుడే విక్యరాజ్య సమితి నిజమైన ప్రపంచరాజ్యసమితి అవుతుంది.

యోగ రత్నాకరము

ఆయురారోగ్యములు గోరువారందరు చదువదగినది

వర్ణము – ద్వితీయసంపుటముయొక్క రు 13/-

ఖర్చులు ప్రత్యేకము.

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు

తండువారిచే—నెల్లూరు.

TENDERS.

Sealed Tenders are invited by the undersigned up to 20-11-51 for the Construction of Culvert on the Supply channel to Papireddi Cheruvu. The estimated cost of the work is Rs. 3800/-. An initial deposit at 5% of the estimated cost is to be credited to the Kavali Panchayat Board Funds and the recipt granted for the payment is to be enclosed to the tender application.

Any information required about the Estimate may be obtained from the undersigned during working hours of the Office.

—N. Venkatasubbareddi,
Executive Officer.
Kavali Panchayat Bord Office.
29-10-51.

తెనాలి సబ్ కోర్టులో

O. S. 30 of 46 I. A. 1050 of 51.

తిరస్కృ సదాశివరావు being Minor by mother and Guardian శీతారావమ్మ —పిటిషనరు - (వాది).

తిరస్కృ అప్పారావువగైరా —రెస్పాండెంట్లు - (ప్రతివాద్లు).

కనకచర్ల నరసింహాం తండ్రి కొండయ్య (సా) అనుమర్లపూడిలకిహారం 4-వ రెస్పాండెంటు.

నోటీసు:- యీపెండవవాది 1950-51 సంవత్సరమునకు వాది రావలసిన ఫలసాయములెక్కలేర్పరచి యిచ్చుటలంచులకు వాది పిటిషన్ పెట్టగా మీకు నోటీసు నిమిత్తం 24-11-51 వేదికి వాయిదా వేసినది కావున మీరు కల అభ్యంతరణలు వ్యయంగానైనా, వకీలు ద్వారానైనా వైకోర్టువారికి రుజు చేయుటలేదా. లేదెడల మీపక్షమందు విచారణ తీర్మానము చేయబడునని ఇందుమూలంగా తెల్పడమైనది. —మన్నవ వెంకట్రాయుడుపంతులు, వాదిప్రత్యేకము.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 352 of 1951 O. S. 529 of 1946

పబ్బాకు వెంకటసుబ్బారెడ్డి —వాది.

(1) పోలా పగసర్కు
(2) ఆ అన్నపూర్ణమ్మ —ప్రతివాద్లు.

యీవెంబరు ప్రతివాద్లు తా॥ యిందుకింద వివరించిన స్థిరాస్థి యీవెల 19 వేది వెన్లూరు జిల్లాకోర్టువద్ద వేలంకేయబడును. (1) వె 12 రు పట్టాకోరుమాగాణి వ్వ వె 454 రు. యు 5-20 ట్లుగా సమిస్టివ యు 2-0 ట్లు పర్యాయపాటు రు 700/- ఆ (2) వె 61 రు పట్టా మెట్టతోపు వె 137 రు యు 3-60 ట్లుగా స్థి భాగం యు 0-45 ట్లుకు హద్దులు:- [తూ] దుప్పూరు మోరాకిస్థి కవైరా భూమి [ద] కలవాది [ప] జాళాసీరం, పశ్చిమపల్లి గణపతిరావుభూమి [ఉ] రస్తా, పర్యాయపాటు రు 100/- ఆ (3) [తూ] పశ్చిమ పల్లి వెంకటాద్రిశెట్టిభాగం [ద-ప] కాలువది [ఉ] వె 161-B రు భూమి. ఇందులోని 55 అంకణాల స్థలం. —తేది 10-11-51 వేది

—యం. రి మంచాగాడి-గారి-వ్వ్ర్థ్ర్థ్ర్థ

తండ్రిసాగించినకృషి కొనసాగిస్తున్న కుమారుడు

'భార్యల్లోనే వుంది' అని భావించి 'దేశం ఏమయ్యేట్టు' అని గమనించక, 'సరే కానివ్వండి' అని 'తండ్రిలూ కొడుకులూ' 'గీతా పారాయణం' చేస్తే ఏమి ప్రయోజనం?

సాహిత్యగోష్ఠి

—శ్రీ గొర్రెపాటి—
వెంకటసుబ్బయ్య

గోపీచంద్!

గోపీచంద్ గారు బహుముఖ ప్రతిభాశాలురు. ఆయన కథకుడుగా, నవలాకారుడుగా, వ్యాసకర్తగా, నటుడుగా, రేడియో ప్రసంగకర్తగా, రాజకీయ వేత్తగా, తత్వవేత్తగా, దర్శకుడుగా, అల్పకాలములో అనల్పమగు ఖ్యాతిగాంచిన ప్రముఖుడు.

ఆయన అభివృద్ధిమార్గాన సంచరించే రాజకీయవేత్త. మానవసమాజంలో నూతన కాంతులు ప్రసరింపజేసే ఆదర్శవాది.

సామాన్య ప్రజానీకము మొదలు సంస్కారవంతులవరకు హృదయాన్ని కరిగింపగలిగిన రచయిత.

అటు వైవిధ్యం, ఇటు రాజకీయానుభవం, అంతర్వాహినిగా ప్రవహించే భావసంపత్తి, త్రివేణీసంగమముగా చెప్పారు ఆయన రచనలకు ఒక ప్రత్యేక ప్రాముఖ్యత తెచ్చును.

గోపీచంద్ గారు 1910 లో కృష్ణాజిల్లా అంగలూరు గ్రామములో జన్మించారు.

గుంటూరులోను, మద్రాసులోను విద్యాభ్యాసం చేసి న్యాయవాదులయ్యారు. ఆ వృత్తి రుచించనందున దానిని విడనాడి నేడు వివిధ రంగాలలో విజ్ఞానాన్ని వెదజల్లుతున్నారు.

తండ్రి రామస్వామిచౌదరిగారి కాలము నుండే తెనాలి స్థిరనివాసం. ఇటీవల మద్రాసులో మకాంపెట్టి చిత్రజగత్‌లో కృషి చేస్తున్నారు. గోపీచంద్ సంభాషణలలోగాని, రచనలలోగాని, తన అభిప్రాయములను, నిర్భయముగాను, నిర్మొహమాటముగాను చెప్పును.

రాజకీయ సాంఘిక చర్చలు ఆయన యింటా బయటా ఎప్పుడూ జరుగుతూనే వుంటాయి. మార్క్సిజాన్ని బాగామనసం చేసినమనిషి.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

భావవిప్లవము వచ్చినవాడుగాని దేశానికి ముక్తిలేదనును. సంఘశ్రేయస్సులేని కళ కళ కాదనును.

గత అయిదారు సంవత్సరములనుంచి ఆయనలో మార్పు వచ్చింది. ఆ మార్పు రచనలలో కూడా వచ్చింది.

రచనలు

"తత్వవేత్తలు" (?) "శివుని జీవితం" ఇది వ్యాస సంపుటి.

"ఉభయభాషల" "పోస్టు చెయ్యని ఉత్తరాలు" కూడా.

"పట్టాభిగారి సోషలిజం" విమర్శ.

"మార్క్సిజం అంటే ఏమిటి?" "సోవియట్ ఉద్యమ చరిత్ర"

"ప్రజాసాహిత్యం" ప్రజాసాహిత్యమంటే ఏమిటో దీనిలో పొందుపర్చారు.

"పరివర్తనం" "అసమర్థుని జీవయాత్ర" "నా కొత్త నవల" నవలలు.

కథా సాహిత్యం

తెలుగు కథకులలో గోపీచంద్ గారు ఒక విశిష్టభావ ప్రవాహమునకు మూల పురుషుడు. మనోభావాలకు మూలకారణాలను అనుభూతాత్మకముగా ఆలోచించుటవలో జీవితములోని లోపములను విశ్లేషణ చేయుటవలో ఆయన కథలలో జరుగును. ఏదైనాగాని ఒక నిశితమైనదృష్టి ఆయన కథలలో కనబడుతుంది.

ఆయనతో ఒక క్రొత్త మార్గం తొక్కిందికథానిక. అతి చిన్న కథలను వ్రాయు పద్ధతి తెచ్చింది ఆయనే. సలక్షణమైన చిన్నకథను వ్రాయుటలో సిద్ధహస్తుడు.

క్రొత్త భావం, క్రొత్త సందర్భం, స్ఫురించినపుడే వ్రాయునుగాని కలంపట్టి యోచించడు.

ఆయన కథారచన జీవితాన్ని చిత్రించేది కాదు. జీవితాన్ని మార్చేదిగా ఉంటుంది.

మనము మరిచిపోయే ఒక విషయాన్ని తీసుకొని అనుభూత్యాత్మకంగా చర్చించి అందులోని అవకతవకలను అర్థంచేస్తాడు.

కథలలో ప్రధానమైనది ఘటనకాదు మనోవైజ్ఞానికానుభూతి. ఆయన కథలలో గోచరించేది మనకు అదే.

ఆయన కథలవల్ల ఒక నూతన దృక్పథం కలుగుతుంది. గోపీచంద్ గారి కథ ప్రారంభించుటలోకంటే ముగించుటలో గొప్ప నైపుణ్యం గోచరించును. మన స్తత్వ దృష్టితో దానిని ఎక్కడ అంత్యంచెయ్యాలో అక్కడే చేస్తాడు.

ఆయన కథ ముగింపుచేయగానే మనం నిశ్చేష్టులమౌతాము. అప్పుడే పూర్తికాలేదే, ఇంకా కాస్త చెప్పకపోయాడే అని. కాని ఆ ఆపడములోనే వున్నది అందం. అదే మనల ఆలోచింపజేసే గుణం.

చదవటానికి ఉత్సాహము కలిగించేటట్లు చదివిన తర్వాత ఆలోచన కలిగించును.

ఆయన సమస్యలను పరిష్కరించుటకంటే ఆధ్యయనమార్గాన్ని అర్థంచేసుకొనుటకు మార్గం చూపును.

కొందరి కథలు చదువుతారు. ఆనందిస్తారు. కాని ఒక గొప్పకథ చదివినట్లు భావించరు. ఒక నూతన సత్యాన్ని తెలుసుకొన్నట్లు సంతసించరు. వారిని మేలుకొలిపేటట్లు చేయును ఆకథ. అట్టా చెయ్యనికథ గొప్పకథ కాదు!

గోపీచంద్ గారి కథలు చదువుతూంటే మనం ఒకనూతన సత్యాన్ని తెలుసుకొన్నట్లు భావించగలం. ఇదివరకు మనకుగల భావాలే మారిపోవును. ఈవిధంగా ఆయన కథలు గొప్ప కథలుగా పరిగణింపబడును.

చతుర సంభాషణలు, నిష్కర్ష నిపుణ్యాలు ఆయన కథలలో కనబడును.

కొద్ది మాటలలో కొండంతభావం చెప్పుటలో గోపీచంద్ గారి చాతుర్యం కన్పించును.

నాటకముగాని, కథానికగాని, వస్తు ఐక్యం, సరళ శైలి ప్రాణంవంటివి. శబ్దప్రయోగ నిగ్రహం, ప్రతిపాదితమైన వస్తువుపై కేంద్రీకరణ, సుబోధకమైనశైలి ఉత్తమ రచనకు లక్షణాలు.

గోపీచంద్ గారిలో ఈ గుణాలన్నీ గుమిగూడి ఆయనను ఒక గొప్పకథకునిగా చేసినవి.

ఆయన వస్తువులో వైవిధ్యంఉన్నది. అయినప్పటికి ఆయన కథలను మూడుభాగాలుగా చేయవచ్చును. సాంఘికము, సెక్సు, రాజకీయము.

సాంఘిక కథలు

హెచ్చు పాలువారు సాంఘిక కథలు అధికంగా వ్రాశారు. వాటిలో మనకు సాంఘికాచారాలు, రీతిరివాజులు మొదలగునవి అధికంగా చిత్రింపబడ్డాయి.

గోపీచంద్ గారి సాంఘికకథలు తేటతెల్లంగా ఉంటాయి.

సంస్కారియైన గోపీచంద్ గారు సంస్కార దృక్పథంతో సరసంగా సాంఘిక కథలు వ్రాశారు.

సెక్సు కథలు

సెక్సు కథలు మనవారు చాలా నీచంగా చూస్తున్నారు. పాశ్చాత్య ప్రపంచములో ప్రసిద్ధులైనవారు సెక్సు కథలు వ్రాశారు. చెకోవ్, గోర్కీ, మొదలగు రష్యన్ రచయితలుకూడా సెక్సుకథలు కథలలో ప్రాముఖ్యత నిచ్చారు.

సెక్సు మానవుని ముఖ్యమైన అవసరాలలో ఒకటి. అనటమువల్ల సహజమైన దృష్టిలో దాని విషయంలోకూడా ప్రచారం చేయుటలు వీద బాధ్యత రచయితమీదవుంది.

ఎలంగా కే మన తెలుగు కథాసాహిత్యంలో సెక్సునిగురించి మొట్టమొదట వ్రాసింది. ఆ కథలయినా సెక్సు తేటతెల్లంగా కన్పిస్తుంది.

గోపీచంద్ గారు "తెలుగుతల్లి" పత్రికలో ఆ విషయాన్ని ప్రస్తావించారు.

గోపీచంద్ గారి దృష్టిలో సెక్సు జీవితములో ఒక భాగంగా మారిపోయింది. బాగు స్వారంగా ఉండక సహజంగా వుంటాయి వారి కథలు.

రాజకీయ కథలు

"పరిపాలనలో, పాల్గొనడానికి బుద్ధిమంతులు నిరాకరించి దూరంగావుంటే దుష్పరిపాలనక్రింద జీవితాన్ని గడిపే శిక్షకారణభవించవలసి వుంటుంది"— ప్లేటో

మన తెలుగులో సజీవమైన సాహిత్యం చాలా తక్కువ. రాజకీయ వాఙ్మయం మరీ తక్కువ. మన కవుల రాజకీయాలంటుంటే ఉదాసీనతే దీనికి కారణం.

నేడు రాజకీయసాహిత్యం కొంత సృష్టి అవుతున్నమాట సత్యమేగాని అది సరిపోదు. మనం అభివృద్ధి పొందాలంటే మన ప్రాచీన ఆధ్యాత్మిక ఆధిక్యతను కాపాడుకొనుటయేగాని మనదేశాన్ని పోషించుకొనుటతో సంతృప్తి చెందక, నేటిమనదేశ వాస్తవికదశను పరిశీలించాలి.

నేడు మనకు రాజకీయ స్వాతంత్ర్యం లభించినా, సాంఘిక స్వాతంత్ర్యం, ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించలేదు.

కనుక మనము అభివృద్ధిపొందాలంటే రాజకీయాలలో పాల్గొనటతోపాటే రాజకీయ సాహిత్యాన్నికూడా సృష్టించాలి.

మన కథాసాహిత్యంలో ఆలోటుచాలా ఉంది.

కథకులలో గోపీచంద్ గారు రాజకీయ కథలు అధికంగావ్రాశారు. "గోడమీది మనిషి" (?) "మాదిగోడు" ఇందులో ఆంగ్లేయులు హిందూ మహమ్మదీయుల్లో విభేదాన్ని పుట్టించుటకు చేసినకృషిని చెప్పారు.

ఇంకా ఆయా సందర్భములలోగల రాజకీయ వాతావరణాన్ని వస్తువుగాతీసుకొని చిత్రించారు. కొన్నిటిలో ఆయా రాజకీయపార్టీలు, వారి మన స్తత్వాలు చిత్రించారు.

ఇదిరాలకు అభివృద్ధిమార్గాలేమిటో పొందుపరచి కథాసాహిత్యంద్వారా జాగృతికలిగించాలి.

కథా సంపుటిలు

గోపీచంద్ గారి కథలన్నీ కలముగా ఎప్పటి కప్పుడు గ్రంథరూపేణావస్తుంది.

"భార్యల్లోనేవుంది" అని భావించి "దేశం ఏమయ్యేట్టు" అని గమనించక "సరే కానివ్వండి" అని "తండ్రిలూ కొడుకులూ" "గీతాపారాయణం" చేస్తే ఏమి ప్రయోజనం?

ముగింపు

కవిరాజు రామస్వామిచౌదరిగారు విప్లవాత్మకముగు రచనచేసి, అంధవిశ్వాసాలను, దురాచారాలను పోగొట్టుటకు కొంత కృషి చేసి కృతార్థులయ్యారు.

తండ్రి సాగించిన కృషికి ఈనాటికినీ రమను నిరమూ, విప్లవమూ గోపీచంద్ గారు భిన్నమైన దృక్పథంతో రచనలుచేసి భావవిప్లవమునకు తోడ్పడుతున్నారు.

ఆయన సెక్సు రంగాలలో కృషిచేయుట చేత విస్తృతమైన సాహిత్యం ఎందుకోమా కన బడుటలేదు.

—



సంగం విచిత్రకాన్పు

ఈగ్రామ కాపురస్థుడు యానాదివలెం, అల్లూరు అంకయ్యభార్యశంకరమ్మ ప్రసవవేదన భరించలేక 1 వ తేది రాత్రి బావిలో దూకింది. చేనుకవల తోటలోకిపోయిన అయ్యపరెడ్డికి కేకలు వినరాగా, చూచి, మనిషిఅని గ్రహించి, ఇతరులను తీసుకపోయి, లాంతరు బావిలోదించి చూడగా ప్రసవించినఆడశిశువును ఒకచేతితో, బావిరాతిని మరొకచేతితో పట్టుకొని నీళ్లలో వుండిన శంకరమ్మనుచూచి, గంపదింపి బయటకు తీశారు. కారణమడుగగా ప్రసవవేదన భరించలేక బావిలోదూకినట్లు, బావిలోనే ప్రసవించినట్లు, బిడ్డ నీటిలో మునగకుండా ఎత్తిపట్టుకొనివున్నట్లు ఆమెచెప్పింది. తల్లి బిడ్డ సుఖంగావున్నారు. —చల్లా వెంకురెడ్డి.

పెదఅలవలపాడు రోడ్డు

జిల్లాబోర్డువారు రెండుసంవత్సరములకిత్రం అలవలపాడునుండి చెర్లోపల్లెవరకు, ఆరుమాసముల క్రిందట బొట్లగూడూరునుండి ఒకమైలు మాత్రంవేసినారు. లెక్కానది నిల్చిపోయివున్నది. ఫిర్కాలో వర్షములులేక పైర్లు ఎండిపోయినవి. మోపాడుచెర్లో నీళ్లువుండి, వరినాట్లు పెట్టియున్న యెడల ఈప్రాంతంవారికి రెండుమాసాలపాటు కూలికి యిబ్బందివుండేదికాదు. మాదురదృష్టంకొద్దీ చెర్లో నీళ్లు చుక్కలేవు. కూలినాలి దొరకక సన్నజనం కటకటపడిపోతున్నారు. కావున కరువుపనులక్రింద ఈరోడ్డును వెంటనే ప్రారంభించి జీవనసౌకర్యం కల్పించకపోతే పెక్కుమంది ఆకలిబాధకు ఆహుతికావలసి వుంటుంది!

—నాగూర్ సాహెబ్ (కోతిగుంపల)

మోపాడు ధాన్య సేకరణ

డెల్టాలోకూడా క్షామం యేర్పడి తిండి గింజలకు పెద్దరైతులుకూడా కటకటపడుతున్నారు. కాని కనిగిరి తాసిల్దారువారు, విచారణ లేకుండా, కూలినాలి చేసుకొనేవారివద్దసైతం వున్న కొద్దిపాటి ధాన్యాన్నికూడా సేకరించుకొని పోతున్నారు. మూడు ఎకరాలకు తక్కువున్న రైతులవద్ద సేకరించకూడదనే నియమాన్నికూడా పాటించకుండా, రైతు ఇంట్లో వున్నా, లేకపోయినా వున్నవరకు పూర్తిగా కొల్చుకొని పోతున్నారు. పైఅధికార్లు, జిల్లా కలెక్టరు శ్రద్ధవహించి యీ అన్యాయాన్ని గూర్చి విచారించి రైతులకు తగినవిధంగా న్యాయం కలుగజేయుమని ప్రార్థిస్తున్నాము.

—కొమాటి వెంకటప్పనాయుడు,
జిల్లాబోర్డు సభ్యుడు.

మల్లాంకు రేషన్ షాపు

ఉన్నధాన్యం ప్రభుత్వం సేకరించుకొనిపోయింది. వర్షాలులేవు. పెట్టినపైర్లు యెండిపోయాయి. ప్రజలు గింజలుదొరకక అవస్థపడిపోతున్నారు. కావున మాగ్రామంలో ఒక రేషన్ షాపు పెట్టించుకరని ప్రార్థించుచున్నాము.

—గ్రామస్థుడు.

వావిలేటిపాడు పైర్లు

వర్షంలేక వినుకొండల ఎకరాలు ఎండిపోయింది. నిల్చివున్నపైరు వర్షంపడి నీరుపట్టినదయానికి తెగులువల్ల నాశనమయింది. ఇక పొట్టి నల్లవరి వెయ్యడానికి వీలులేదు. ఈసంవత్సరం రైతులగతి భగవంతునికి తెలియాల్సిందే!

—సయ్యద్ మహమ్మద్.

కలెక్టరుకు నివేదిక

ఉదయగిరి తాలూకా జిల్లాబోర్డుసభ్యులు మహమ్మద్ జాఫర్ సాహెబ్, అంబవరం వెంకటరెడ్డిగారలు తాలూకా క్షామపరిస్థితినిగూర్చి జిల్లాకలెక్టరుకు ఒక నివేదిక సమర్పించిరి. దాని సారాంశం:-

నాలుగుసంవత్సరాలనుండి వర్షంలేనందువల్ల క్షామం వుత్పతిల్లింది. ఈదఫా పరిస్థితి దుర్భరమైంది. అందువల్ల ఈ తాలూకాను ప్రభుత్వం కరువుప్రాంతంగా ప్రకటించి, కరువుపనులు కొన్ని మంజూరుచేసింది. బ్రాహ్మణపల్లెనుండి కుర్రాళ్ళపల్లెకు; సీతారాంపురంనుండి దర్శిగుంట్లపేటకు; బూదవాడనుండి గంగులవారి చెరువుపల్లెకు రోడ్లు ప్రభుత్వం మంజూరుచేసిన వాటిలోకలవు కాని ఈనాటికి వాటివిషయం ఎత్తుకోలేదు. ఈ దుర్భరపరిస్థితుల్లో ప్రభుత్వం సహాయపడితేతప్ప ఆకటిమరణాలు సంభవించినా ఆశ్చర్యముండదు. అందువల్ల పైకనుపరచిన కరువుపనులు వెంటనే ప్రారంభింపవలెను. ఏకారణాలచేతనైనా పైమూడుపనులు అమలుపరచుటకు ఆలస్యమయ్యేయెడల, మూడవరోడ్డు ఒక్కదానినైనా వెంటనే తీసుకోవలసిందిగా కోరుతున్నాము.

పిడతాపోలూరు బోర్డు

గ్రామంలో ఒక గ్రంథాలయాన్ని స్థాపించుటకు, వీధులలో దీపాలు వెలిగించుటకు పంచాయితీబోర్డు తీర్మానించింది. గ్రంథాలయంలో వుంచుటకు పుస్తకాలలిస్టు ప్రభుత్వ అనుమతికి పంపబడివున్నది. వారి అనుమతి వచ్చినవెంటనే గ్రంథాలయం ప్రారంభింపబడును. —నేతి జాలయ్య, ప్రెసిడెంటు.

పంచాయితీబోర్డు ఉన్నదానికి యిలాంటి పరోపకారాగ కార్యాలు గావిస్తేనే వాటి సార్థకత. లేకుంటే అధ్యక్షుడు నేను పంచాయితీబోర్డు ప్రెసిడెంటును అని అవసరమైనపుడు వుపయోగించుకోడానికితప్ప నిరుపయోగంకదా! గ్రంథాలయాలలాంటి సంస్థల నిర్వహణ కేవలం ప్రభుత్వంపై ఆధారపడకుండా, గ్రామంలోని రైతులే సహాయపడి నడపడం శ్రేష్ఠం గావుంటుంది. పాట్టెంపాడులో యువకులు పూనుకొని వ్యాంతిభవనం కూడా ఏర్పరచుకున్నారు. ఆవిధంగానే అన్ని గ్రామాలలో వుత్సాహవంతులు పూనుకొని విజ్ఞానాభివృద్ధికి పాటుబడడ మవుసరం.

ఏకారు చెరువు

మాది వర్షాధారపు చెరువు. దీనిక్రింద రెండువేల ఎకరాల మాగాణి వున్నది. పాతదలపోర్యము చక్కగావుంటే మరొక రెండువేల ఎకరాలకూడా పండేదానికి అవకాశముంటుంది. పైచెరువు మరమ్మత్తుకు ప్రభుత్వం ఒక నిర్ణీతపద్ధతి ప్రకారంగాకుండా ఖర్చుపెట్టడం వృధాగాకనపిస్తుంది. చెరువు తూట్టుమాగాణి కొంతవున్నది. అది పంటకోద్వేసమయానికి చెరువు నిండుతుంది. అందువల్ల ఆషాఢంలో నీరు నిల్వకుండా చేయుటకు కట్లులు కట్టినారు. దీనివల్ల ఆలస్యంగా సాగయ్యే రైతువారికి చాల నష్టం కలుగుతున్నది. అందువల్ల ఇంజనీరింగు శాఖవారు దీనికి తగినవిధంగా మరమ్మత్తులు చేయించడం అవసరం. ఈచెరువు ఆధారంగా దాదాపు 20 గ్రామాలున్నాయి కాని, ప్రస్తుతం దానిక్రింద వందపుట్లుకూడా రావడంలేదు. కావున అధికోత్పత్తి స్కీముక్రింద ప్రభుత్వం వారు దీనిని మరమ్మత్తుచేయవలెను.

—తిరుమూరు నారసింహారెడ్డి.

టెండరు నోటీసు

పంచాయతీబోర్డులో చేయవలసిన పనులు యీ దిగువ అధికారిచేత 25-11-1951 తేది సాయంత్రం 4 గంటలకు పిడతాపోలూరు పంచాయతీ బోర్డు ఆఫీసువద్ద నిర్ణయింపబడిన నమూనాలో టెండర్లు తీసుకోబడును. టెండర్లు నిర్ణయింపబడిన ఫీజు చెల్లించి రసీదు పొందవచ్చును.

— పనులవివరము —

(1) వీధులలో వేయు (ఫ్రేము) చట్రముతో బిగింపబడు వీధిలైట్లు — లోపల పెట్టబడు బుడ్లు — బర్నర్లు — గ్లాసులు, వత్తులతోసహా అమర్చుటకు మొత్తం లైట్లు — — 9
(2) పెట్రోమాక్సు లైటు — 1
(3) లైట్లుబిగించుటకుగాను సిమెంటుస్థంభములు పోసి యిచ్చుటకు మొత్తము స్థంభములు — — 10

పైకనుపరచిన పనులకు టెండరువరత్తులు డిపాజిట్టు వివరములకైగాను పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారిని అడిగి తెలుసుకొనేది.

పంచాయతీబోర్డు, పిడతాపోలూరు | నేతి జానకిరామయ్య, ప్రెసిడెంటు.

ఒంగోలు సబార్డినేట్ జడ్జికోర్టులో

O. P. No. 28 of 1951.

దేవరాల వెంకటసుబ్బయ్య —పిటీషనరు.
దేవరాల నాగమ్మ —రెస్పాండెంటు.

పిటీషనరుకు - రెస్పాండెంటుకు జరిగిన వివాహము రద్దుకు పిటీషనరు పిటీషను పెట్టినందుకు రెస్పాండెంటు నోటీసునిమిత్తం 26-11-1951 తేదికి వాయిదాగాను తెల్పడమైనది.

—యం. జానకిరామయ్య—వారిఅడ్వకేటు.

అందాన్ని—ఆనందాన్ని
రెంటినీయివ్వగలదు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

శ్రీవాణీ బుక్ డిపో
స్టేషనర్సు అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్ని విధముల స్టేషనరీసామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకుచోటు.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

కుష్ఠు — బొల్లి
వగైరా మేహమచ్చలు — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిస్టర్డ్]
"ధన్వంతర్యాశ్రమము"
గోపాలపురం :: తూర్పుగోదావరి.

విటా * అశోక
స్త్రీల పాలిటి వరప్రసాదిని
శ్వేతరక్తప్రదరము—బహిష్టునొప్పులు—బహిష్టుబద్ధము—నడుమునొప్పి—గర్భాశయసంబంధ
బలహీనత మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును
వెల సీసా రు 2—8—0 లు
పి. ఆర్. గోపాల్‌బ్రదర్సు—ట్రంకురోడ్డు – నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు
11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.
కంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల — సన్నిధి.
తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుత్తూరు ఆగ్రహారం — తెప్పకుళం రో 0
— అన్ని మందులషాపులలోను దొరుకును —

కృష్ణా తరంగాలు:

ఆంధ్రా ఫార్మస్యూటికల్స్‌లో ఆంధ్రాయిజం! పాత, కొత్త డైరెక్టర్ల కొట్లాటతో కోర్టు కెక్కింది!

కొత్త డైరెక్టర్లు తమ కంట్రాక్టు పనులకు భంగం కలిగించారు కనుక పేము దరి పని చేయించేదలేదు అని అడ్డెరు తీసుకున్న పేప నల్ సెల్వనాయ అంటారు.

పాత డైరెక్టర్లు అసలు మాతృసంస్థకు, పేరు హాళ్లల్లో లాభాలకే భంగం కలిగించేట్లు ప్రవర్తించారు అడ్డెరు యివ్వడంలో అంటారు కొత్త డైరెక్టర్లు.

ఈ తగాదాలలో అసలు ఆంధ్రా ఫార్మస్యూటికల్సు మూతలపడింది నవంబరు 1 తేది నుండి తగువు కోర్టులకు ఎక్కింది. ఎంతరాష్ట్రం రాకపోయినా మన ఆంధ్రత్వము ప్రకాశించక పోతుందా?

❋

సహకార దినోత్సవం చక్కగా జరిగిపోయింది. అయితే ఒక్క సెంట్రల్ బ్యాంకి వారికి తప్ప మరెవరికీ యీ సహకారభావం అవసరమని తోచినట్టులేదు. స్టోర్సు అధ్యక్షుడు రాజ మన్నారు వారి ఉద్యోగవర్గంగాని, తగాదాలలో వున్న అర్బనుబ్యాంకి, ప్రకాశం చంద్రమౌళి స్టోర్సువారలుగాని, పాల సంఘంవారుగాని హాజరు కాకపోవడం ఈ సహకార రంగంలో కూడా ఏదో సహాయనిరాకరణం వున్నట్టు కన బడుతుంది. ఇంతకీ ఎంత వద్దనుకుంటూన్నా, మన రాజకీయాలలో కక్షలు పడనీవ్యామోహం వాటిలోకూడా వ్యాపిస్తున్నట్టున్నాయి. అందుకే యీ ముక్కి పిండెలు.

❋

కృష్ణా జిల్లా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ జరిగింది. ఏ పల్లెటూళ్లలోనో బడిపం తులు ఉద్యోగంచేసుకొనే వీరికి శాస్త్రపరిజ్ఞానం లేదంటే నమ్మవచ్చునుగాని లౌకికజ్ఞానంమాత్రం అపారం అని వారి ఉపన్యాసాలే చెప్పగలవు. అందులోనూ ఆ పెదన మేష్టరు ఆశుకవిత్వం సభకుండే మందకొడితనాన్ని నవ్వులతో పోగొట్టింది. జిల్లా బోర్డు ప్రెసిడెంటు కాకాని వెంకటరత్నంగారే సభాధ్యక్షులు కావడం మూలాన వారికిగల యిబ్బందులు వ్యక్తపరచు కోవడంలో రెండు పనులు అయాయి; అధికారులకు చెప్పుకోవడం. రెండోది మహాసభను జయప్రదంగా జరుపుకోవడం.

———



నమ్ము నమ్మకపో ★ ★ ★

గోపాలన్ కమ్యూనిస్టులకిచ్చిన రహస్య సందేశం!

ఇటీవల నెల్లూరుకువచ్చిన ఏ. కె. గోపాలన్, ఒక రహస్య సమావేశంలో కమ్యూనిస్టులకు ఎన్నికలసందేశాన్ని వినిపించాడని నమ్మకంగా తెలుస్తున్నది.

ఎన్నికలలో ఏమి భయపడనక్కర్లేదు. ప్రతిబూతలో ప్రతినిధిని ఏర్పరచిపెట్టుకోండి. పోలింగు అవసరు మనచేతిలోవుండేట్లు చేసుకోండి (దౌర్జన్యంగా బెదరించి). ఓటర్లలో ఒకవిధమైన భీతావహం కలిగించండి.

ఈ పైముక్కలు గోపాలన్ గారు చెప్పారట. వీటినిబట్టి రేపు ఎన్నికలలో కమ్యూనిస్టులు పెద్దఎత్తున దౌర్జన్యకాండ ప్రారంభించి ఎన్నికలలో గెలిచేందుకు ప్రయత్నిస్తారని ఊహించుకోవడంలేదా? వీటినెదుర్కొనుటకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లుగావించవలసివుంటుంది.

ఢిల్లీ ఊసకోత

(1 వ పేజీకొరవ)

యించబడినవారిలో అందరూ కేవలం చంద్రమౌళిఅంటే గిట్టనివారు గారుగాని, రాష్ట్ర సెలెక్షన్లలో తమకు చంద్రమౌళి తోడ్పడలేదనే కార్పణ్యం ఒకమూలవుంచుకొనే వ్యక్తులే అనవచ్చు.

(నెల్లూరుజిల్లా మార్పులుగురించి రేపోక చోట వ్రాశాం.)

పార్లమెంటుకు సంబంధించి - విశాఖ అభ్యర్థి వి. వి. గిరి, కాంగ్రెసు టిక్కెట్టు వద్దంటున్నాడు. తాను కోరుకున్న మూడు నియోజకవర్గాలలో యేఒక్కటి యివ్వకుండా వద్దని మొత్తుకుంటూన్న విశాఖకు పంపిచేయబడటం యిష్టంలేక కాంగ్రెసు అభ్యర్థిత్వాన్నే వదలుకుంటున్నట్లు నెహ్రూకి వ్రాసేశారట. తూర్పు కృష్ణా అసెంబ్లీ అభ్యర్థుల నియామకంలో జరిగినమార్పుల దృష్ట్యానో కాకోగాని డాక్టరు పట్టాభి యింకా యిది మిధ్యమని తేల్చకుండావున్నారు. కాని ఒకటంకె 'జబ్బుగా వున్న భార్య దగ్గర నే వుండవలసిన స్థితిలోవున్నాను అని చెప్తూ గౌరవంగా తప్పించుకుంటారా?

———

అమ్మకానికి మంచి ఇల్లు

★

నెల్లూరులో దంటాయుధపురంలో షుమారు 190 అంకణాల ఆవరణంలో ఉన్న నా మిద్దె ఇంటిని అమ్మదలచియున్నాను. కావలసినవారు నుసేదారుపేటలో డాక్టరు అల్లాడి మహాదేవయ్యగారితో మాట్లాడవచ్చును.

—మామిడిపూడి వెంకటరంగయ్య.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 472 of 51 O. S. 222 of 50

బాలిశెట్టి కాంతమ్మ ... —వాది.

బండి శేషారెడ్డి ... —ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాది తా॥ స్థిరాస్థిని వాది ఈ నెంబరు డిక్రికి గాను యేలమునకు కోరి వున్నది. 3-12-1951 తేదికి యేలంవాయిదా వేయబడివున్నది. ఆనాటికే యేలం పాటదార్లు కోర్టుకుహాజరై వేలంపాటలు పెట్టుకోవచ్చును.

—కానుతోల రామారావు—వాదిఅడ్వకేటు.

సిద్ధమకరధ్వజము

(ఔషధరాజము)

దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూల, క్షయ, అన్ని విధములైన దగ్గములు, కంఠవ్యాధులు, పుండవృద్ధి, బోదకాలు, నాడీక్షీణము (నాడీకురుపు), గుదవ్యాధి, భగందరము, సమస్త వాత వ్యాధులు నశించును.

మంచి జఠరదీప్తినిచ్చును. వీర్యవృద్ధినికలిగించుటలో అసమానమైనది. ముసలితనంబాపును. జ్ఞాపకశక్తినికలిగించును. సమస్తవ్యాధులను నశింపజేయు రా జా వ. ధం. ఎక్కువ పథ్యములేదు. తక్కువ వివరములు మందుతో పంపబడును.

కావలసినవారికి ఖరీదు మందు రు 10 లు లగును. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

రక్తపుపోటు — పక్షవాతము మొన్నగు వ్యాధులకు ధారా మెందరైన ముల్లోరు చొప్పున చికిత్సలు చేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. M

ది ఇండియన్ ఫార్మస్యూటికల్స్

(గవర్నమెంటు రిజిస్టర్‌డ్)

నెం 165 తి, తిప్పరాజువారివీధి—నెల్లూరు.

మిత్రులకు - అభిమానులకు

మీ ఆదరాభిమానములను చూరగొన్న చంద్రారెడ్డి కొత్తమిలిటరిహోటల్

సరస్వతిలాడ్జి

తిప్పరాజువారివీధి — నెల్లూరు

"జమీన్ రైతు" ఆఫీసు యెదురుగా యిదివరలో రామమూర్తి హోటల్ ఉండిన భవనంలో

స్నానము — వసతిసౌకర్యములు ఉచితము:

ఒంగోలు సబ్‌కోర్టులో

A. S. No. 214 of 1951.

దండు బలరామరెడ్డిగైరా —అప్పిలెంట్లు.

పిడుగు కోటేశ్వరయ్యగైరా —రిస్పాండెంట్లు.

రిస్పాండెంట్లు (2) దొడ్లా వెంకటసుబ్బారెడ్డి, కొర్నపాడు - శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి ధర్మకర్త (3) చిర్రెమూరి సుబ్బరామిరెడ్డి (4) ఆమంచర్ల వెంకటసుబ్బారెడ్డి (పా) కొర్నపాడు ఒంగోలు డి॥ ము॥ కోర్టు తెలియచేయునది ఏమ నగా:- ఒంగోలు డి॥ ము॥ కోర్టు File O. S. నెం 648/1948 తర 26-2-1951 తేదిన ప్యాయ కాలడిన డిక్రీగూర అప్పిలెంట్లు యీ నెంబరున దాఖలుచేసిన అప్పీలు మీ నోటీసునిమిత్తం వాయిదా 1-12-1951 తేది అయివున్నది. గనుక సదరు వాయిదాకోజున నీవు స్వయముగా గాని, వకీలుద్వారా గాని కోర్టుకు హాజరుకాని యెడల నీపరోక్షముందు అప్పీలు విమర్శచేసి తీర్పుయివ్వబడును. గనుక తెలుపడమైనది.

మా. కాళిదాసు—అప్పిలెంటుఅడ్వకేటు.

నెల్లూరు డిస్ట్రిక్టు కోర్టులో

O. P. No. 85 of 1951.

దువ్వూరు పాపిరెడ్డి ... —పిటీషనరు.

(1) దువ్వూరు సుబ్బమ్మ (2) చిల్లకూరు రామిరెడ్డి (3) తిటా వీరారెడ్డి, రవేసుగా. (4) మాచిరెడ్డి సుబ్బలక్ష్మమ్మ —రెస్పాండెంట్లు.

యీ నెంబరున పిటీషనరు తన మైనరుకుమార్తె దువ్వూరు వెంకటసుబ్బమ్మను 1 to 3 రెస్పాండెంట్లు స్వాధీనం లోలగించి తనకు స్వాధీనం చేయమనిన్ని సదరు మైనర్కు, ఆమె ఎస్టేటుకు పిటీషనరు గార్డియన్ గా నియమించమనిన్ని పిటీషన్ దాఖలుచేసినాడు. గనుక యిందువిషయమై యెవరికైనా యేమైనా ఆక్షేపణలుండినను 16-11-1951 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టులో తెల్పుకోవలెను.

—శ్రీ చుండి విశ్వనాథం, పిటీషనరు వకీలు.

ఖాళీస్థలం అమ్మకం

❋

నెల్లూరు సంతపేట బ్రాహ్మణవీధి 11-వ వార్డు, డోర్ నెం 68-A తు, డాక్టరు బొమ్మా శేషయ్యగారి యింటి ప్రక్కన మంచి కొదువ విలువగల ప్రదేశము 160 అంకణములు ప్రహారిగోడలు గేటుతోసహా.

వివరములకు:—

బొమ్మా మాధవయ్య.

బ్రాహ్మణవీధి, సంతపేట—నెల్లూరు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.